ప్రజాశక్తి

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

నేడు భారీ వర్షాలు

ప్రకాశం, బాపట్లలో అప్రమత్తమైన అధికారులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, ఒంగోలు

అల్పపీడన ప్రభావంతో శుక్రవారం నాడు ప్రకాశం జిల్లాలో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, బాపట్ల జిల్లాలో కొన్నిచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్‌జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో అధి కారులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనటానికి జిల్లా పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉన్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ జిల్లా ప్రజలకు తెలియజేశారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని, వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో బాపట్ల జిల్లా లోని కష్ణా నది పరివాహక ప్రాంతాల్లోని లోతట్టు ప్రదేశాలలో ముంపుకు గురయ్యే అవకాశం ఉన్నందున జిల్లాలోని పోలీస్ యంత్రాంగం అంతా సహాయ చర్యలకు సంసిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని కష్ణా నది పరివాహక ప్రాంతంలోని కొల్లూరు, భట్టిప్రోలు, రేపల్లె మండలాల్లోని లోతట్టు ప్రాంతాలు, చప్టాలు, బలహీనంగా ఉన్న బ్రిడ్జిలు, రోడ్ల పరిస్థితుల మీద ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నామని తెలిపారు. దీనికోసం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఒక ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్ సిబ్బంది స్థానిక పోలీస్ అధికారులతో, రెవిన్యూ విభాగం అధికారులతో, కృష్ణ బ్యారేజీ నిర్వాహకులతో, వాతావరణ శాఖ ప్రతినిధులతో అనుసంధానంగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ ఉన్నత అధికారులకు తెలియపరచడం, స్థానికంగా విధుల్లో ఉన్న సిబ్బందిని, అధికారులను అప్రమత్తం చేస్తూ ఉంటారని తెలిపారు. ఇప్పటికే కొల్లూరు మండలంలోని దోనెపూడి దగ్గర, రేపల్లె మండలంలోని పెనుమూడి వద్ద, చోడాయపాలెం వద్ద పికెట్లను ఏర్పాటు చేశారు. ఏదైనా సహాయం అవసరమైతే తక్షణమే టోల్ ఫ్రీ నెంబర్ 112, 8333813228 నెంబర్ కి ఫోన్ చేసి సహాయం పొందాలన్నారు. ఏదైనా అత్యవసర పరిస్థితి సంభవిస్తే తక్షణ చర్యలు తీసుకోవడానికి పోలీసు శాఖలోని ప్రత్యేక దళాలు రోప్ పార్టీతో, కట్టర్స్ తో సిద్ధంగా ఉన్నాయని, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందితో కూడా అనుసంధానంగా పనిచేస్తున్నామని తెలిపారు.

ఓపీకీ పేపర్లు లేవు.!

- బయట పుస్తకం కొని.. తెచ్చుకుంటేనే రాస్తామంటున్న సిబ్బంది
- నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ ప్రొడక్ట్‌లపై రోగులకు అవగాహన
- రాత్రివేళల్లో ఏ ట్రీట్మెంట్ చేయకుండానే రిమ్స్‌కు రిఫర్
- కొండపి సీహెచ్‌సీలో సమస్యలతో రోగుల ఇబ్బందులు

కొండపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్

ప్రజాశక్తి-కొండపి

కొండపిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సమస్యలతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన బాత్రూమ్‌లు లేవు.. సరైన లైటింగ్ లేక అడ్మిట్ అయిన రోగులు ఇబ్బంది పడుతున్నారు. వైద్యశాలకు వచ్చిన వారికి ఓపీ రాయాలంటే తెల్ల కాగితాలు కూడా లేని దుస్థితి ఇక్కడ నెలకొంది. హాస్పిటల్‌లో చూపించుకోవాలంటే బయట పుస్తకం తెచ్చుకుంటేనే ఓపీ రాస్తామని, లేకపోతే రాయలేమని, తమ దగ్గర ఓపి కాపీలు అయిపోయాయని సిబ్బంది సమాధానమిస్తున్నారు. ప్రభుత్వమేమో వైద్యశాలల్లో అన్ని సదుపాయాలూ కల్పిస్తున్నామని ఆర్భాటంగా చెబుతున్నా.. కొండపి కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో ఓపీలు రాయడానికి ఓపి పుస్తకం లేకపోవడం దౌర్భాగ్యం అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

రోగులకు ప్రైవేట్ ప్రొడక్ట్స్‌పై అవగాహన

వైద్యశాలకు వచ్చిన రోగులకు వైద్యశాలలోని కొంతమంది సిబ్బంది ప్రైవేట్ ప్రొడక్ట్స్ వాడకంపై అవగాహన కల్పిస్తున్నారు. మీరు ఈ ప్రొడక్ట్స్ వాడితే మీకు అనారోగ్యం దరిచేరదని ఆరోగ్యంగా ఉంటారని.. రోగులకు చెబుతూ వారిని డైవర్ట్ చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ ప్రొడక్ట్స్ వల్ల మీరు కూడా ఆదాయం సంపాదించవచ్చని చెబుతున్నారు. వైద్యశాలలో పని చేసే ఒకరు కొండపిలో ప్రైవేట్ క్లినిక్ నడిపిస్తూ.. తన క్లినిక్‌లో వైద్యం బాగా చేస్తామని, తక్కువ నగదుతో రోగాన్ని తొందరగా తగ్గిస్తానని వైద్యశాలకు వచ్చే రోగులను తన క్లినిక్‌కు మళ్లించుకుంటున్నారనే విమర్శలున్నాయి.

సరైన వసతులు లేక ఇబ్బందులు..

అనారోగ్యం పాలై, గాయాలపాలై వైద్యశాలలో అడ్మిట్ అయిన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 30 పడకల వైద్యశాలలో కేవలం రెండు బాత్రూమ్‌లు మాత్రమే ఉండటంతో అవస్థలు పడుతున్నారు. వైద్యశాలలో నిర్మాణ ▶ 2లో

ప్రాణాలు తీసిన ఈత సరదా 3లో

నీటి కుంటలో దిగి ఇద్దరు మృతి

కన్నతల్లిని కడతేర్చిన కసాయి కొడుకు 3లో

మున్సిపల్ కార్మికుల మహాసభలకు సమాయత్తం 5లో

సూపర్ సిక్స్ పథకాలు

సమర్థవంతంగా అమలు చేయాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో సూపర్ సిక్స్ పథకాలు సమర్థవంతంగా ఆమలు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో సూపర్‌సిక్స్ ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సూపర్‌సిక్స్ పథకాల ను పారదర్శకంగా ప్రజలకు చేరువ చేయడానికి అధికారులు కషి చేయాలని అన్నారు. జిల్లాలో అన్నదాత సుఖీభవ, ప్రధాన మంత్రి కిసాన్ యోజన పథకాలను అర్హులందరికీ అందజేయాలని ఆయన చెప్పారు. అన్నదాత సుఖీభవ పథకం క్రింద రైతులకు ప్రయోజనం కల్పించే విధంగా రెవెన్యూ అధికారులు వెబ్ ల్యాండ్ కరెక్షన్స్ చేయాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమం క్రింద అర్హులకు లబ్ధి చేకూర్చే విధంగా వ్యవసాయ శాఖ అధికారులుచర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో స్త్రీ శక్తి పథకం క్రింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని ఆర్టీసీ అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు. ఆర్టీసీ డిపోలలో ప్రయాణికు లకు ఇబ్బంది కలుగకుండా మరుగు దొడ్ల నిర్మించాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. తల్లికి వందనం కార్యక్రమం కింద అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడానికి తీసుకోవాలని విద్యాశాఖ అధికారుల కు కలెక్టర్ చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు చెప్పారు. సమావేశంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ లవన్న, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా ప్రజా రవాణా అధికారి సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ నిబంధనలు

ఖచ్చితంగా పాటించేలా చర్యలు

- మానవ వనరులు వినియోగించుకోండి
- అధికారులకు కలెక్టర్ రాజాబాబు ఆదేశం

మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

పరిశ్రమలలో భద్రత, పర్యావరణ సంబంధ నిబంధనలను ఖచ్చితంగా పాటించేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. గురువారం ప్రకాశం భవనంలోని తన ఛాంబర్‌లో జిల్లా పరిశ్రమల కేంద్రం, ఫ్యాక్టరీలు, కార్మిక, ఏపీఐఐసీ, కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో ఆయన ప్రత్యేకంగా సమీక్షించారు. జిల్లాలోని వివిధ తరహా పరిశ్రమలు, వాటికి ప్రభుత్వం నుంచి అందుతున్న రాయితీలు, అనుమతులు మంజూరు చేస్తున్న విధానం, భద్రతా ప్రమాణాలు, కేంద్ర, రాష్ట్ర పథకాలను అమలు చేస్తున్న తీరుపై ఆయన ఆరా తీశారు. సంబంధిత వివరాలను ఆయా శాఖల ఉన్నతాధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికులకు భద్రతాపరంగా విస్తతస్థాయిలో అవగాహన కల్పించాలని, ఈ దిశగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కాలుష్య నియంత్రణ మండలి, ఫ్యాక్టరీస్ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ దిశగా ఉన్న మానవ వనరులను సమర్ధంగా వినియోగించుకోవాలని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకోవాలని సూచించారు. పరిశ్రమలలో ఎలాంటి ప్రమాదాలు జరగరాదన్నదే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ బి.శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ రాఘవరెడ్డి, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రి దేవి, ఏపిఐఐసి జోనల్ మేనేజర్ మదన్, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ బి. ఈశ్వర్ చంద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్లు .. రాకపోకలకు అవస్థలు

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-పొన్నలూరు

మండల పరిధిలోని పలు గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో ప్రయాణికులకు పాట్లు తప్పడం లేదు. మండలపరిధిలోని ముత్తరాజపాలెం ఆంజనేయస్వామి గుడికి సమీపంలో ఒవి రోడ్ అధ్వానంగా ఉంది. రహదారిపై అడుగడునా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి వర్షం కురిసినా ఆ గుంతలలో నీరు నిలవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. నీరు నిలబడంతో గుంతలు కానరాక అవస్థలు పడుతున్నారు. గుంతల్లో వాహనాలు సైతం మొరాహిస్తున్నాయి. రాత్రి సమయంలో అయితే పరిస్థితి దారుణంగా ఉంటుంది. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదానికి గురికావాల్సి వసుందోనని వాహన చోదకులు ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారిపై గుంతలకు మరమ్మతులు చేయించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వాహన చోదకులు, ప్రయాణికులు కోరుతున్నారు.

అధ్వానంగా తయారైన రహదారి

తర్లుపాడు ఎంపిడిఒగా అన్నమ్మ

ప్రజాశక్తి-తర్లుపాడు

తర్లుపాడు ఎంపిడిఒగా అన్నమ్మ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ అన్నమ్మను కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు మర్యాద పూర్వ కంగా పూలమాలలతో, దుశాలువాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎఒ బుర్రి చంద్రశేఖర్, సీనియర్ అసిస్టెంట్ కోటేశ్వరరెడ్డి, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపిడిఒ అన్నమ్మ

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గిద్దలూరు

గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని అంబవరం ఫీడర్‌లోని 33 కెవి లైన్ మెయింటెనెన్స్ పనుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎడిఒ శేషగిరిరావు తెలిపారు. పిఆర్ కాలనీ సబ్ స్టేషన్ పరిధిలోని కొంగలవీడు, నరవ బయనపల్లె, నల్లగట్ల, బ్రాహ్మణ పల్లె, ముండ్లపాడు, బురుజుపల్లె, కృష్ణంశెట్టి పల్లె, కంచిపల్లే మరియు అంబవరం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో వ్యవసాయ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ అధికారులు సహకరిం చాలని ఆయన కోరారు.

ఓపీకీ పేపర్లు లేవు.!

(మొదటిపేజీ తరువాయి)

పనులు జరుగుతుండగా దానికి సంబంధించిన సిమెంట్ బస్తాలను ఆసుపత్రి ఆవరణలోనే నిల్వ చేయడం వల్ల రోగులు, వారి బంధువులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వైద్యశాలలో ఏర్పాటుచేసిన వాటర్ ఫ్రిజ్‌లో తుప్పు పట్టిన చిన్నచిన్న ముక్కలు ఉన్నాయని, ఆ నీటినే తాగాల్సి వస్తోందని రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగులు ఉండే గదిలో సరైన వెలుతురు లేక ఇబ్బంది పడుతున్నారు.. ఫ్యాన్లు తిరుగుతున్నా.. ఉక్కపోత వల్ల తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని రోగులు వాపోతున్నారు. రాత్రి వేళలో ఆసుపత్రి గదిలో ఉండలేక పేషెంట్లు వారి సహాయకులు ఆసుపత్రి ఆవరణలోని చెట్ల కింద సేద తీరుతున్నారు.

ఏ వైద్యం చేయకుండానే రిఫర్..

రాత్రి వేళల్లో ఎవరైనా చిన్నపాటి అనారోగ్యంతో ఆసుపత్రికి వచ్చినా ఇక్కడి వైద్యసిబ్బంది ఏ ట్రీట్మెంట్ చేయకుండానే ఒంగోలు రిమ్స్‌కు రిఫర్ చేస్తున్నారనే విమర్శలున్నాయి. ఓపి రాసే గది దగ్గర స్లాబు పెచ్చులూడిపోయి ఇనుప చువ్వలు బయటపడుతున్నాయని, పెచ్చులు ఎప్పుడు ఊడిపడతాయోనని రోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఈ హాస్పిటల్‌లోని సమస్యలు పరిష్కరించి.. మెరుగైన వసతులు, వైద్య సదుపాయం కల్పించాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు.

మందులను పంపిణీ చేస్తున్న డాక్టర్ రోహిత్ నాయక్

ఉచిత వైద్యపరీక్షలు

ప్రజాశక్తి- మార్కాపురం రూరల్

మహిళలు, పిల్లల సాధికారతే స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ ముఖ్య లక్ష్యమని తిప్పాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రోహిత్ నాయక్ తెలిపారు. మండల పరిధిలోని కొట్టాలపల్లి గ్రామంలో స్వస్త్ నారి స్వశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారి రోహిత్ నాయక్ మాట్లాడుతూ ప్రజలు ఏ ఆరోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారో గుర్తించి అందుకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్ తమ పీహెచ్సీ క్యాంపుకి వచ్చినప్పుడు వారికి చికిత్స అందించనున్నట్లు తెలిపారు. అనంతరం మహిళలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. తొలుత వరల్డ్ ఫార్మసిస్ట డే ను పురస్కరించుకొని కొట్టాలపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రంలో తిప్పాయపాలెం ఫార్మాసిట్ మణికుమార్‌ను సిబ్బంది శాలువా, పూలమాలతో సన్మానించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరీలు అమర్నాథరెడ్డి, పెద్దిరాజు, ఎఎన్ఎం స్వర్ణలత, ఎంఎల్ హెచ్‌పి లోహిత, పిహెచ్‌సి సూపర్ వైజర్ రూత్ మేరీ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్ర కేసరి యూనివర్సిటీ..
పీజీ బోర్డు సభ్యులుగా డాక్టర్ 'మురళీకృష్ణ'

ప్రజాశక్తి మార్కాపురం : ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పీజీ బోర్డు ఆఫ్ స్టడీస్ (ఎడ్యుకేషన్) సభ్యులుగా మార్కాపురం కమలా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్.మురళీకృష్ణ నియమితులయ్యారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డివి.ఆర్.మూర్తి ఆదేశాల మేరకు పీజీ బోర్డు ఆఫ్ స్టడీస్ (ఎడ్యుకేషన్) కమిటీని రెండు సంవత్సరాల పాటు ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాలు, కళాశాలల ప్రొఫెసర్లు, నిపుణులతో పాటు డాక్టర్ ఎల్.మురళీకష్ణ అంతర్గత సభ్యుడిగా ఎంపికయ్యారు. ఈ బోర్డు విద్యా పథకాలు, బోధన విధానాల రూపకల్పనలో కీలకపాత్ర పోషించనుంది. అరుదైన అకాశం పొందిన డాక్టర్ మురళీకృష్ణను కమలా జూనియర్ కళాశాల కరస్పాండెంట్ పెనుగొండ పవన్‌కుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

దావా సమను

మహరాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
ఓ.యస్.నం. 86/2015

Between

మెస్సర్స్ కపిల్ చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఒంగోలు 2 బ్రాంచి రిప్రజెంటెడ్ బై ఇట్స్ అసిస్టెంట్ మేనేజర్/అథరైజ్‌డ్ సిగ్నేటరీ .... వాది

మరియు

బుస్సారెడ్డి అనిల్ కుమార్ రెడ్డి మరియు ఇతరులు ....ప్రతివాదులు

1. బుస్సారెడ్డి మమతారెడ్డి, భర్త లేటు అనిల్‌కుమార్ రెడ్డి (8 వ ప్రతివాది)
2. బుస్సారెడ్డి పార్వతమ్మ భర్త నారపరెడ్డి (9 వ ప్రతివాది)
3. బుస్సారెడ్డి నారపరెడ్డి తండ్రి పేరు తెలీదు. (10 వ ప్రతివాది)

ప్రతివాదుల 8 నుండి 10 కేరాఫ్ గ్లోబల్ రాక్స్ & గ్రానైట్ ప్రైవేట్ లిమిటెడ్ చెర్వు కొమ్ముపాలెం గ్రామం ఒంగోలు డి.యం.సి ప్రకాశం జిల్లా

పై నంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తము దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో 8 టు 10 ప్రతివాదులైన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమనులు పంపినప్పటికి తీసుకొనక కాలయాపన చేసినందున ఈ పత్రిక ప్రకటన ద్వారా మీ దావా సమనులు జారీ చేయవలసినదిగా శ్రీయుత కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసినారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల ది.14.10.2025 ఉదయం గం.10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగాగాని, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలయును. లేనియెడల ఈ పరోక్షము నందు విచారించి తీర్మానించబడునని, ఇందుమూలముగా తెలియజేయటమైనది.

"శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు"

ఇట్లు
పంచాగ్నుల ఉదయభాస్కర్
వాదుల తరుపు అడ్వకేట్
అద్దంకి, బాపట్లజిల్లా
సెల్‌నం.9948097198

అద్దంకి.
తేది.24.09.2025

నోటీసు

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు, ఒంగోలు

IA No: 1434/2023
IA No: 1435/2023
IA No : 1436/2023
OS No : 10/2016

మధ్యలో :
పిట్టు శారద ......వాది

మరియు

1. నక్క రామిరెడ్డి (లేటు)
2. నక్క సరస్వతి
3. నక్క ఉపేంద్ర
4. కోటా వందన .....ప్రతివాది

ప్రకటన

పై దావాలో వాది, ప్రతివాదిమీద ఒక ఇంజక్షన్ దావా వేసియున్నది. విచారణ సమయంలో ప్రతివాది గతించినాడు. వారి యొక్క వారసులను చేర్చమని పిటీషన్ పెట్టగా కోర్టువారు అనుమతి ఇచ్చినారు. ఎన్నిసార్లు నోటీసులు, సమన్లు జారీ చేసిననూ మీరు దురుద్దేశ్యపూర్వకముగా తీసుకొనక తిరిగి పంపుచున్నందువలన మీకు పైనంబరు దావాలో నోటీసును ఐ.ఎ.నంబర్లు 1434/2023, 1435/2023, 1436/2023 ర్లులో నోటీసును ఈ ప్రకటన ద్వారా కోర్టువారు జారీచేసి మీ హాజరు నిమిత్తం ఈ నోటీసును తేది:14-10-2025నకు వాయిదా వేసినారు. కావున మీరు వాయిదా తేదీన ఉదయం గం.10-30 ని.లకు పైకోర్టువారి ఎదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై పై దావాలో మీ ఆక్షేపణలను తెలియచేయవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించెదనని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వులలో //

ఇట్లు
కె.నాగేశ్వరరావు,
జి.అమృతవాణి,
న్యాయవాదులు, ఒంగోలు.
Cell : 9703102929

మహారాజశ్రీ 06వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో : మార్కాపురం

O.S.No. 10/2025

1. కె.తిరుమల రఘునాథ్, తండ్రి రంగాచార్యులు, వయస్సు 76 సం॥లు, హిందుకులం, డోర్‌నెం.30/136-7, సుధా నగర్ కాలనీ, ఓల్డ్ సఫయిల్‌గూడ దగ్గర, ఆర్.కె.పురం పోస్ట్, హైదరాబాదు, తెలంగాణా రాష్ట్ర. ఆధార్ నెం.6562 4554 9651.
2. శ్రీమతి వెంకటసుబ్బ రాజ్యలక్ష్మి, భర్త రంగాచార్యులు, వయస్సు 62 సం॥లు, హిందు, డోర్‌నెం.8-4-367/317, వినాయక్‌రావునగర్, బోరుబండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఆధార్ నెం.9578 4310 8330.
3. కె.తిరుమల శేషాద్రి, తండ్రి లేట్ కె.టి.వి.రంగాచార్యులు, వయస్సు 77 సం॥లు, హిందుకులం, డోర్‌నెం.8/1673-3, సాయిపేట, కడప సిటీ, యెస్ఆర్ కడప జిల్లా. ఆధార్‌నెం.7130 4362 3716.
4. కె.తిరుమల శ్రీనివాస భగవాన్, తండ్రి లేట్ కె.టి.శేషాద్రి, వయస్సు 60 సం॥లు, ఆధార్‌నెం.4141 5243 7200.
5. కె.తిరుమల రామప్రసాద్, తండ్రి కె.తిరుమల శేషాద్రి, వయస్సు 56 సం॥లు, హిందుకులం, ఆధార్ నెం.8043 8648 8561.

వాదులు నెం.4 మరియు 5 వీరి ఇరువురి నివాసం డోర్ నెం.13-1-241/506, వెంకటేశ్వర ఆర్కేడ్, మోతినగర్, హైదరాబాదు, తెలంగాణ రాష్ట్రం.

6. కె.టి.శ్రీనివాస ఆర్.చార్యులు, తండ్రి లేట్ రఘురామచార్యులు, వయస్సు 59 సం॥లు, హిందుకులం, నివాసం బ్లాక్ నెం.ఎ1, ఫ్లాట్ నెం.20, గంగా ఓసియన్ మియడావ్, డౌరా గాన్ రోడ్డు, పుణె సిటీ, మహరాష్ట్ర రాష్ట్రం. ఆధార్ నెం.6469 4073 7869.
7. కె.తిరుమల జయంత్, తండ్రి కె.టి.నాగరాజ, వయస్సు 48 సం॥లు, హిందు కులం, ఆధార్ నెం.2561 4941 4430. సెల్ నెం.
8. కె.వెంకట రఘవన్, తండ్రి లేట్ కె.టి.నాగరాజు, వయస్సు 45సం॥లు, హిందు, ఆధార్ నెం.9451 5519 2413, సెల్ నెం: 92950 03549.

వాదులు నెం.7మరియు 8 వీరి నివాసం మసీదు దగ్గర ప్రగతి మాధపూర్, ప్లాట్ నెం.1-42/4/204, విడ్లకాలనీ, శ్రీగణేష్ టవర్స్, మియాపూర్, హైదరాబాద్-500049.

9. శ్రీమతి కె.తిరుమల వకుల, భర్త వరద రాజు, వయస్సు 58 సం॥లు, హిందుకులం, నివాసం: మెయిన్ రోడ్డు, కంభం-523333, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

...వాదులు

Vs

1. శ్రీమతి కె.తిరుమల సూర్యకుమారి, భర్త లేట్ కె.టి సంపత్ కుమార్, వయస్సు 62 సం॥లు, డోర్‌నెం.8/172, మెయిన్ రోడ్డు, కంభం-523333, ప్రకాశం జిల్లా.
2. కె.తిరుమల విజయలక్ష్మి, భర్త లేట్ కె.తిరుమల శ్రీనివాస భరధ్వాజ, వయస్సు 55 సం॥లు, హిందు, డోర్‌నెం.1-25, జైన్ మందిరం దగ్గర, చైతన్యపురి కాలనీ, హైదరాబాద్-500 060, తెలంగాణ రాష్ట్రం.

...ప్రతివాదులు

ప్రతివాది నెం.1కు సమను

పై కనీన వాదులు పై కనీన దావాలోని షెడ్యూలు ఆస్థిపై భాగపరిష్కారం కోరుచు పై కనీన ప్రతివాదుల పైన సివిల్ వ్యాజ్యం దాఖలు చేసినారు. కనుక పై కేసులోని 1వ ప్రతివాది తేది:07.10.2025న ఉదయం 10.30గంటలకు స్వయంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి అభ్యంతరములు తెలుపుకొనవలయును. మీరు హాజరు కాని పక్షంలో మీ పరోక్షమున తీర్మాణం చేయుదురని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, మార్కాపురం మండలం, మార్కాపురం రెవెన్యూ గ్రామ అకౌంటులో కనీన వ్యవసాయ భూముల వివరం సర్వే నెం.737 ఏ.5.91 సెంట్లు లేక 2.393 హెక్టార్లు మరియు నష్టపరిహారం క్రింద ఏ.1.44 సెంట్లు
హద్దులు :
తూర్పు: ఎ.వెంకటరెడ్డి మరియు జి.పెద్ద వెంకట రెడ్డి వారి భూములు, పడమర: రుద్రపు నాగేశ్వరరావు గారి భూమి, ఉత్తరం: కల్లోలగడ్డ, దక్షిణం: ఎ.వెంకట రెడ్డి భూమి.
ఈ హద్దుల మధ్య ఏ.5.91 సెంట్లు యావత్తు హక్కులతో.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ
అడ్వకేట్,
కడప.

మహారాజశ్రీ 06వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో : మార్కాపురం

I.A.No.545/2025
O.S.No. 10/2025

1. కె.తిరుమల రఘునాథ్, తండ్రి రంగాచార్యులు, వయస్సు 76 సం॥లు, హిందుకులం, డోర్‌నెం.30/136-7, సుధా నగర్ కాలనీ, ఓల్డ్ సఫయిల్‌గూడ దగ్గర, ఆర్.కె.పురం పోస్ట్, హైదరాబాదు, తెలంగాణా రాష్ట్ర. ఆధార్ నెం.6562 4554 9651.
2. శ్రీమతి వెంకటసుబ్బ రాజ్యలక్ష్మి, భర్త రంగాచార్యులు, వయస్సు 62 సం॥లు, హిందు, డోర్‌నెం.8-4-367/317, వినాయక్‌రావునగర్, బోరుబండ, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, ఆధార్ నెం.9578 4310 8330.
3. కె.తిరుమల శేషాద్రి, తండ్రి లేట్ కె.టి.వి.రంగాచార్యులు, వయస్సు 77 సం॥లు, హిందుకులం, డోర్‌నెం.8/1673-3, సాయిపేట, కడప సిటీ, యెస్ఆర్ కడప జిల్లా. ఆధార్‌నెం.7130 4362 3716.
4. కె.తిరుమల శ్రీనివాస భగవాన్, తండ్రి లేట్ కె.టి.శేషాద్రి, వయస్సు 60 సం॥లు, ఆధార్‌నెం.4141 5243 7200.
5. కె.తిరుమల రామప్రసాద్, తండ్రి కె.తిరుమల శేషాద్రి, వయస్సు 56 సం॥లు, హిందుకులం, ఆధార్ నెం.8043 8648 8561.

వాదులు నెం.4 మరియు 5 వీరి ఇరువురి నివాసం డోర్ నెం.13-1-241/506, వెంకటేశ్వర ఆర్కేడ్, మోతినగర్, హైదరాబాదు, తెలంగాణ రాష్ట్రం.

6. కె.టి.శ్రీనివాస ఆర్.చార్యులు, తండ్రి లేట్ రఘురామచార్యులు, వయస్సు 59 సం॥లు, హిందుకులం, నివాసం బ్లాక్ నెం.ఎ1, ఫ్లాట్ నెం.20, గంగా ఓసియన్ మియడావ్, డౌరా గాన్ రోడ్డు, పుణె సిటీ, మహరాష్ట్ర రాష్ట్రం. ఆధార్ నెం.6469 4073 7869.
7. కె.తిరుమల జయంత్, తండ్రి కె.టి.నాగరాజ, వయస్సు 48 సం॥లు, హిందు కులం, ఆధార్ నెం.2561 4941 4430. సెల్ నెం.
8. కె.వెంకట రఘవన్, తండ్రి లేట్ కె.టి.నాగరాజు, వయస్సు 45సం॥లు, హిందు, ఆధార్ నెం.9451 5519 2413, సెల్ నెం: 92950 03549.

వాదులు నెం.7మరియు 8 వీరి నివాసం మసీదు దగ్గర ప్రగతి మాధపూర్, ప్లాట్ నెం.1-42/4/204, విడ్లకాలనీ, శ్రీగణేష్ టవర్స్, మియాపూర్, హైదరాబాద్-500049.

9. శ్రీమతి కె.తిరుమల వకుల, భర్త వరద రాజు, వయస్సు 58 సం॥లు, హిందుకులం, నివాసం: మెయిన్ రోడ్డు, కంభం-523333, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

...పిటిషనర్లు/వాదులు

Vs

1. శ్రీమతి కె.తిరుమల సూర్యకుమారి, భర్త లేట్ కె.టి సంపత్ కుమార్, వయస్సు 62 సం॥లు, డోర్‌నెం.8/172, మెయిన్ రోడ్డు, కంభం-523333, ప్రకాశం జిల్లా.
2. కె.తిరుమల విజయలక్ష్మి, భర్త లేట్ కె.తిరుమల శ్రీనివాస భరధ్వాజ, వయస్సు 55 సం॥లు, హిందు, డోర్‌నెం.1-25, జైన్ మందిరం దగ్గర, చైతన్యపురి కాలనీ, హైదరాబాద్-500 060, తెలంగాణ రాష్ట్రం.

...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

రెస్పాండెంట్ నెం.1/ప్రతివాది నెం.1కు నోటీసు

పై కనీన వాదులు పై కనీన దావాలోని షెడ్యూలు ఆస్థిపై భాగపరిష్కారం కోరుచు పై కనీన ప్రతివాదుల పైన సివిల్ వ్యాజ్యం దాఖలు చేసినారు. మరియు కేసు విచారణలో వుండగా ఎలాంటి క్రయవిక్రయాలు జరపరాదని ఇంజక్షన్ పిటిషను పెండింగు వున్నది. కనుక పై కేసులోని 1వ ప్రతివాది తేది:07.10.2025న ఉదయం 10.30గంటలకు స్వ యంగా గాని, అడ్వకేట్ ద్వారా గాని హాజరు అయి అభ్యంతర ములు తెలుపుకొనవలయును. మీరు హాజరు కాని పక్షంలో మీ పరోక్షమున తీర్మాణం చేయుదురని ఇందుమూలకముగా తెలియజేయడమైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, మార్కాపురం మండలం, మార్కాపురం రెవెన్యూ గ్రామ అకౌంటులో కనీన వ్యవసాయ భూముల వివరం సర్వే నెం.737 ఏ.5.91 సెంట్లు లేక 2.393 హెక్టార్లు మరియు నష్టపరిహారం క్రింద ఏ.1.44 సెంట్లు
హద్దులు :
తూర్పు: ఎ.వెంకటరెడ్డి మరియు జి.పెద్ద వెంకట రెడ్డి వారి భూములు, పడమర: రుద్రపు నాగేశ్వరరావు గారి భూమి, ఉత్తరం: కల్లోలగడ్డ, దక్షిణం: ఎ.వెంకట రెడ్డి భూమి.
ఈ హద్దుల మధ్య ఏ.5.91 సెంట్లు యావత్తు హక్కులతో.

//కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

ఎమ్.సుధాకర్ బాబ్జీ
అడ్వకేట్,
కడప.

వైద్యశిబిరంలో పాల్గొన్న సిబ్బంది

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-సీఎస్‌పురం రూరల్ : మండలంలోని రేకులచెలక, అయ్యలూరివారిపాల్లి పంచాయతీల్లో గురువారం వైద్య చికిత్స శిబిరాలు నిర్వహించారు. డాక్టర్ హేమ ద్యుతి 115 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సిఎస్‌పురంలో డాక్టర్ మహేష్ 92 మందికి వైద్య చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేకులచెలక సర్పంచ్ భర్తుల కృష్ణకుమారి రమణయ్య, కుక్క తిరుపతయ్య, హెల్త్ సూపర్వైజర్ ఉమా మహేశ్వరరావు, ఎంత అసిస్టెంట్ వై.బాలకొండయ్య, స్థానిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సంతనూతలపాడు: మండలంలోని పి.గుడిపాడు సచివాలయంలో గురువారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి. సుధామణి, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో 153 మందులు వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ మెగా వైద్య శిబిరాలను ప్రజలు సద్విని యోగపరుచుకోవాలని మెడికల్ ఆఫీసర్ సుధామణి కోరారు. ఈ సందర్భంగా పవివార్ అభియాన్ వాల్ పోస్టరును ఆవిష్కరించారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలపై ప్రతిజ్ఞ చేయించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషక పదార్థాలతో కూడిన స్టాల్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ సిహెచ్. మాధవరావు, పీహెచ్‌ఎన్ ఎం.వీరమ్మ, సచివాలయం కార్యదర్శి ఆర్. జ్యోతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సావిత్రి, వైద్య ఆరోగ్య సిబ్బంది అంజనీ దేవి, శ్రుతిలేఖ, కృష్ణ, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కొనకనమిట్ల : మండలంలోని గొట్లగట్టు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చిన్నారికట్ల సచివాలయంలో గురువారం డాక్టర్ ఎస్‌పి.బాలయ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 156 మందికి వైద్యపరీక్షలు చేసినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ధనలక్ష్మీ, మాజీ ఎంపిపి ఉడుముల రామనారాయణరెడ్డి, ఎంపిహెచ్‌ఎస్ జె.వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పిఎస్ శ్రావణి, రంగస్వామి, గౌతమ్, సంయుక్త, శిల్ప, విజయకుమారి, ఎఎన్‌ఎంలు డి.సుజాత, గౌసియా, ఆశావర్కర్లు, కవిత, హెప్సీబా, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

మినుము విత్తనాలు అందజేత

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గొట్లగట్టు గ్రామంలో రైతులకు అపరాల ఆదర్శ గ్రామ పథకం క్రింద 350 ఎకరాలలో టిబిజి104 అను మినుము రకం విత్తనాలను రైతులకు ఉచితంగా కృషి విజ్ఞాన కేంద్రం దర్శి అధికారులు అందజేశారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.రమేష్, డాక్టర్ టి.వెంకటేశ్వర్‌రెడ్డిలు మాట్లాడుతూ టిబిజి 104 అనే మినుము రకం పంట కాలం 80-85 రోజులు, ఎకరాకి 6-8 క్వింటలు దిగుబడి వస్తుందన్నారు. పల్లాకు తెగులుని తట్టుకుంటుందని తెలిపారు. మరియు మినుము పంటలో తీసుకోవలిసిన సమగ్ర పంట యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి విక్రం, గ్రామ వ్యవసాయ సహాయకులు మణికృష్ణ, మల్లిపుల్ వ్యవసాయ విస్తన్రధికారి రసూల్, ఆయా గ్రామంలోని రైతులు పాల్గొన్నారు.

పంచాయతీ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు : పంచాయతీలకు సొంత ఆదా యవనరులు సమకూర్చుకొనే విధానంపై రెండు రోజులు పాటు 26, 27 తేదీల్లో మండలపరిషత్ కార్యాలయంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డిజటల్ అసిస్టెంట్లకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ తేళ్ళ రవికుమార్ తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు కార్యదర్శులు, డిజటల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సర్పంచ్‌లు హాజరవ్వాలని కోరారు.

ప్రాణాలు తీసిన ఈత సరదా

నీటి కుంటలోకి దిగి ఇద్దరు విద్యార్థులు మృతి

ప్రజాశక్తి-దర్శి

దసరా సెలవులకు అమ్మమ్మ ఊరికి వచ్చిన ఇద్దరు విద్యార్థులు నీటి కుంటలో ఈత కొడుతూ మృతి చెందిన సంఘటన దర్శిలో జరిగింది. పొదిలి మండలం ఉన్న వారిపాలెం వద్ద దాసర్లపల్లికి చెందిన గంగుల నాగరాజు, ప్రమీల కవల పిల్లలు అఖిల్, నిఖిల్‌లు దసరా సెలవుల సందర్భంగా దర్శిలోని అమ్మమ్మ ఇంటికి వచ్చారు. వారి మేనమామ కొడుకుతో కలిసి దగ్గరలోని నీటి కుంటలో ఈత కొట్టడానికి వెళ్లారు. మేనమామ కొడుకు ఈత కొట్టి బయటికి రాగా వీళ్లిద్దరూ మునిగిపోయారు. దీంతో ఇం టికి వెళ్లి కుటుంబ సభ్యులను పిలుచుకుని వచ్చి చూసే సరికి ఇద్దరిలో ఒకరు మృతి చెందగా ఒకరు కొన ఊపిరితో ఉన్నారు. దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా రెండో వ్యక్తి కూడా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. దీంతో కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీసులు

కన్నతల్లిని కడతేర్చిన కసాయి కొడుకు

మద్యానికి డబ్బులివ్వలేదని ఇనుపరాడ్డుతో కొట్టి హత్య

ప్రజాశక్తి-బాపట్ల

మద్యం సేవించేందుకు డబ్బులు ఇవ్వలేదని కన్నతల్లిని కర్కశంగా కన్న కొడుకే ఇనుప రాడ్డుతో కొట్టి చంపిన సంఘటన బాపట్ల మండలం పూండ్ల గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతురాలు రవణమ్మ (62), ఈమె భర్త పెనుమాటి శ్రీనివాసరావు పూండ్ల గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరి కొడుకు పెనుమాటి జాలయ్య తరచు మద్యం సేవిస్తూ ఉంటాడు. గురువారం సాయంత్రం తల్లిదగ్గర డబ్బులు చూసి డబ్బులు నాకు కావాలని తల్లితో గొడవ పెట్టుకున్నట్లు తెలిసింది. తల్లి రమణమ్మ డబ్బులు ఇవ్వడానికి నిరాకరించడంతో మద్యం మత్తులో ఉన్న కొడుకు పక్కనే ఉన్న ఇనప రాడ్డుతో తలపై కొట్టడంతో బలంగా దెబ్బ తగిలి రమణమ్మ అక్కడకక్కడే మృతి చెందింది. గ్రీన్ అంబాసిడర్‌గా చేస్తున్న భార్య భర్తలకు ఆరు నెలల జీతాలు గత రెండు రోజుల క్రితం పడడంతో డబ్బులు వచ్చినప్పటి నుంచి ముగ్గురు మద్యం సేవిస్తూ ఉన్నారని గ్రామస్తులు చెబుతున్నారు. తల్లి దగ్గర డబ్బులు చూడడంతో కొడుకు డబ్బుల కోసం గొడవ పెట్టుకొని తల్లిని కొట్టి చంపాడని తెలిపారు. హత్య వార్త తెలిసిన వెంటనే బాపట్ల రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు జాలయ్య పరారీలో ఉన్నారు.

హత్యకు గురైన రమణమ్మ

అమెరికా ఆధిపత్యాన్ని వ్యతిరేకించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్

ప్రజాశక్తి-పామూరు

అమెరికా ఆధిపత్యాన్ని వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హనీఫ్ అన్నారు. గురువారం పప్పు వెకోబ్రావు మీటింగ్ హాల్లో కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం వివిధ దేశాలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. భారత్ నుంచి దిగుమతయ్యే టెక్స్‌టైల్స్, దుస్తులు, రొయ్యలు, చేపలు ఇతర సముద్ర ఉత్పత్తులు వజ్రాభరణాలు ఇలా అన్నింటిపై 2.5 శాతం ఉన్న సుంకాలను 50 శాతానికి పెంచిందన్నారు. జీఎస్టీ పేరుతో ప్రజల సొమ్ము దోసుకున్నారని ఆరోపించారు. ట్రంప్ టారీఫ్, మోడీ లొంగుబాటు విధానంపై పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 24 నుంచి 30 వరకు అమెరికా ఆధిపత్యం వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి షేక్ ఖాదర్ బాషా, కె.మల్యాద్రి, సయ్యద్ గౌస్ బాషా, కె.శంకర్, షేక్ మహబీరా, చల్ల వెంకటేశ్వర్లు, అల్లాభక్ష్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సయ్యద్ హనీఫ్

డిజిపేట ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్యం అధ్వానం

రోడ్డు పైకి చేరుతున్న మురికి నీరు - ధ్వంసం అయిన ఆర్‌అండ్‌బి రోడ్డు

ప్రజాశక్తి-సీఎస్‌పురంరూరల్

మండలంలోని డిజిపేట ఎస్సీ కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ పట్ల పంచాయతీ అధికారులు, పాలకులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో కాలనీలో నుంచి వచ్చే వృథా నీరు మొత్తం ప్రధాన ఆర్‌అండ్‌బి రోడ్డుపైకి చేరుతోంది. రోడ్డుపై నిల్వ ఉంటున్న మురికి నీరు కారణంగా రోడ్డు ధ్వంసం అవుతోంది. ప్రస్తుతం ఈ రోడ్డు నేషనల్ హైవే వారి ఆధీనంలో ఉండడంతో 167బి జాతీయ రహదారి నిర్మిస్తున్న కాంట్రాక్టర్ ఈ మురికి నీరు రోడ్డుపైకి రాకుండా రోడ్డు వెంట సైడ్ కాలువలు తీయించి, సిమెంటు పైపులు వేసి మురికి నీరు అలుగువాగులోకి వెళ్లే విధంగా ఏర్పాటు చేశారు. అయితే సైడ్ కాలువలలో మురికి పేరుకుపోవడంతో నీరు రోడ్డుపైకి చేరుకున్నాయి. మురికి నీరు రోడ్డుపై నిల్వ ఉంటుండడంతో రోడ్డు ధ్వంసం అయి, గుంతలు ఏర్పడి వాహనదారులకు పాదచారులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. అధికారులు నిర్లక్ష్యం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మురికి నీరు కారణంగా రోడ్డుపై ఏర్పడిన గుంత

మతిస్థిమితం లేని వ్యక్తి దాడిలో ఒకరు మృతి

ప్రజాశక్తి- అర్ధవీడు

నిలబడి ఉన్న వ్యక్తిపై వెనుక నుంచి మతిస్థిమితం లేని వ్యక్తి కర్రతో కొట్టిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోనిగన్నెపల్లె గ్రామంలో గురువారం మధ్యా హ్నం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... గన్నెపల్లె గ్రామ సెంటర్‌లో నల్లబోతుల బాల వెంకటయ్య (48) అనే వ్యక్తి నిలబడి ఉన్నారు. అదే గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్ అనే వ్యక్తి వెనుక నుంచి వెంకటయ్య తలపై కర్రతో గట్టిగా కొట్టాడు. దీంతో ఆయన అక్కడిక్కడే కుప్పకూలి పడిపోయాడు. స్థానికులు మాచవరం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు ఈ ఘటన గురించి సమా చారం అందుకున్న అర్ధవీడు ఎస్ఐ ఎం. నాచారయ్య ఘటనా స్థలాన్ని పరిశీలించారు. నిందితుడు అబ్దుల్ ఖాదర్‌కు మతిస్థిమితం లేదని, ఈ క్రమంలో వెంకటయ్యపై కర్రతో దాడికి పాల్పడినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతి చెందిన వెంకటయ్య

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-చీమకుర్తి : తూర్పు బైపాస్ జంక్షన్ సెంటర్లోని సాగర్ కాలువ ఏలూరి వారి పాలెం లాక్ వద్ద మొదటి డ్రాప్‌లో గుర్తు తెలియని మృతదేహం గురువారం లభ్యమయింది. మృతదేహం కుడి చేతి మీద అమ్మ నాన్న అని, మణికట్టు మీద నాని అని పచ్చబొట్టు ఉంది. ఎస్ఐ కృష్ణయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైద్యం వికటించి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కొండపి

మర్రిపూడి మండలం ధర్మరం గ్రామానికి చెందిన మూలె రమణారెడ్డి(50) వైద్యం వికటించి మృతి చెందాడు. మూలె రమణారెడ్డి రెండు రోజుల నుంచి జ్వరం, విరోచనాలు అవుతున్నాయని తెలిసి బుధవారం కొండపిలోని ఓ ఆర్ఎంపి దగ్గరకు రాగా వైద్యుడు ఇంజక్షన్ ఇచ్చారు. వెంటనే రమణారెడ్డి ఆ మందు వికటించి అక్కడే సొమ్మసిల్లి పడిపోయాడు. పరిస్థితి విషమంగా మారడంతో అపస్మారక స్థితిలోకి చేరిన రమణారెడ్డిని పొదిలి రోడ్డులో ఉన్న ప్రయివేటు వైద్యశాలకు తరలించారు. అప్పటికే రమణారెడ్డి ఆరోగ్య పరిస్థితి చేయి దాటిపోవడంతో వైద్యులు ఒంగోలుకు తీసుకెళ్లాలని సూచించారు. ప్రైవేటు వాహనంలో ఒంగోలులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఎటువంటి అర్హత లేకుండా అరకొరగా తెలుసుకొని ఆర్ఎంపి వైద్యులు వైద్యం చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. జిల్లా అధికారులు స్పందించి అర్హత లేని ఆర్ఎంపిలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బైక్ అదుపుతప్పి ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-టంగుటూరు

బైక్ అదుపుతప్పడంతో ఇద్దరికి గాయాలైన సంఘటన మండలంలోని కె.బిట్రగుంట ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద జరిగింది. అందిన వివరాల మేరకు.. శింగరాయకొండ మండలం, కలికివాయికి చెందిన ఇసకొల్లు మల్లికార్జున, కామేపల్లి రవికుమార్ ఒంగోలులో ఓజి సినిమాకు వెళ్లి వస్తూ కె.బిట్రగుంట ఫ్లైఓవర్ వద్దకు రాగానే వారి బైక్ అదుపు తప్పి పడిపోయారు. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. అక్కడ నుంచి మెరుగైన చికిత్స కోసం కిమ్స్‌కు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు సొసైటీ సమావేశం

ప్రజాశక్తి-సంతనూతలపాడు : సంతనూతలపాడు సిండికేట్ రైతు సేవా సహకార సంఘంలో సహకార సంఘం 59వ సర్వసభ్య సమా వేశం నేడు జరుగుతుందని సొసైటీ చైర్ పర్సన్ కూకట్ల విజయమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ ఎం.శంకర్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో 2024-25 సంవత్సరం వార్షిక జమా ఖర్చులు పరిశీలించి ఆమో దించుట, ఎరువుల వ్యాపార పట్టిక, లాభ నష్టముల పట్టిక, 2025 మార్చి 31 నాటికి ఆస్తి బాధ్యతలు పట్టిక తదితర అంశాలపై సమావేశంలో ప్రధాన ఎజెండాగా సమీక్షించనున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశానికి సొసైటీ పరిధిలోని సభ్యులు హాజరు కావాలని చైర్మన్ విజయమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ శంకర్ ప్రసాద్ కోరారు.



ఎల్‌ఒసీలు పంపిణీ చేస్తున్న దృశ్యం

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు గ్రామానికి చెందిన ఇరువురికి తెలుగుదేశం అధ్యక్షులు రావూరి రమేష్ ఆధ్వర్యంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిఎం సహాయ నిధి ఎల్‌ఓసిలు బుధవారం అందజేశారు. పంగులూరుకు చెందిన పటాన్ జిలాని కుమార్తె పుట్టిన వెంటనే తీవ్ర అనారోగ్యంకు గురికాగా కుటుంబ సభ్యులు రావూరి రమేష్ బాబు దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం మంత్రి గొట్టిపాటి రవికుమార్ సిఫార్సుతో రూ.1.50లక్షల సిఎం సహాయ నిధి మంజూరు చేశారు. మేడూరి చాముండేశ్వరి ప్రమాదంలో మోకాళ్ళకు గాయమై ఆపరేషన్ అవసరమై ఉండగా మంత్రి సిఫార్సు మేరకు రూ.1.25లక్షలు మంజూరు చేశారు. ఇరువురు లబ్దిదారులకు ఎల్‌ఓసిని అందజేశారు.

బ్యాంకు శాఖ ప్రారంభిస్తున్న జోనల్ మేనేజర్ విజయలక్ష్మి

కెనరా బ్యాంకు వినూత్న సేవలు

ప్రజాశక్తి - చెరుకుపల్లి

గ్రామీణ ప్రాంత మహిళలు చిరు వ్యాపారుల అభ్యున్నతి కోసం కెనరా బ్యాంకు వినూత్న సేవలు అందిస్తుందని విజయవాడ జనరల్ మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. స్థానిక కెనరా బ్యాంకు నూతన శాఖను ఆమె ప్రారంభించారు. తెనాలి రోడ్డులో నూతనంగా చెరువుపల్లి శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వయం ఉపాధి, చిరు వ్యాపారులను ప్రోత్సహించేలా కృషి చేస్తామని తెలిపారు. కెనరా బ్యాంకు సూక్ష్మ ఆర్థిక సేవలు, డిజిటల్ బ్యాంకింగ్ సేవలు, మహిళల కోసం ప్రత్యేక పథకాలు ప్రవేశపెడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గుంటూరు రీజినల్ ఎజిఎం రాజ్ కుమార్, ప్రేమ్ రాజ్ బోయి, చెరుకుపల్లి బ్రాంచ్ మేనేజర్ ఆనంద్ కుమార్, ఖాతాదారు సమద్ పాల్గొన్నారు.

అధికారులతో చర్చిస్తున్న ఆర్డీఓ రామలక్ష్మి

పునరావాస కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

కృష్ణానది వరదల కారణంగా లంక గ్రామాల ప్రజల కోసం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు సిద్ధం చేయాలని రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి అధికారులకు సూచించారు. ఈ మేరకు ఆమె డిపిఒతో కలిసి పునరావాస కేంద్రాలు గురువారం పరిశీలించారు. భట్టిప్రోలు, వెల్లటూరు గ్రామాల్లో సిద్ధం చేసిన కేంద్రాలకు ప్రత్యేక అధికారులను కేటాయించారు. నదికి వరద పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. నదీ గర్భంలో ఉన్న గ్రామాల ప్రజలు వరద ముంపుకు ఇబ్బంది పడకుండా అధికారుల సూచనల మేరకు ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలి రావాలని కోరారు. వరద అధికమైతే ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా అధికారులు ఏర్పాటు చేసిన కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి, తహాశీల్దారు మేక శ్రీనివాసరావు, ఎంపిడిఒ విజయబాబు, వివిధ శాఖల అధికారులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

సిఐటియు మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - బాపట్ల

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందార్

ఈ నెల 27, 28 తేదీల్లో రేపల్లెలో జరిగే సిఐటియు జిల్లా ద్వితీయ మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ గురువారం కోరారు. ఈ మహాసభలో గత మూడే ళ్ళ నుండి జిల్లాలో చేసిన పోరాట కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్తు కార్యక్రమాలు ఈ మహాసభలో రూపొందించుకోనున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీల 42 రోజుల సమ్మె, మున్సిపల్ కార్మికుల 17 రోజులు సమ్మె, చీరాల ఐఎల్‌టిడిలో క్యాజువల్ కార్మికులను వర్కర్స్‌గా గుర్తించాలనే పోరాటం, ఆటో వర్కర్స్ పోరాటాలు ఇంకా అనేక రంగాల్లో జరిగిన పోరాటాలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. 25 మండలాల్లో సభ్యత్వం కలిగిన ఏకైక పెద్ద సంఘంగా జిల్లాలో సిఐటియు విస్తరించిందని తెలిపారు. మహాసభ సందర్భంగా 27న రేపల్లె ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ నుంచి ర్యాలీ అనంతరం నెహ్రూ బొమ్మ సెంటర్లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు కె ఉమామహేశ్వరావు, కె ధనలక్ష్మి, డి రమాదేవి హాజరవుతారని తెలిపారు. జిల్లాలో అన్ని ప్రాంతాల నుండి కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సిఐటియు చీరాల కన్వీనర్ ఎం వసంతరావు, బాపట్ల కన్వీనర్ కె శరత్ పాల్గొన్నారు.

సెయింట్‌ఆన్స్‌లో ఫార్మసిస్ట్స్ డే వేడుకలు

ప్రజాశక్తి - వేటపాలెం

బహుమతులు అందజేస్తున్న దృశ్యం

సెయింట్ ఆన్స్ ఫార్మసి కాలేజీలో ఫార్మసిస్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల సెక్రటరి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఫార్మసిస్ట్స్ డే సందర్భంగా కళాశాలలో వేడుకలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ వివి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రిన్సిపాల్ మాట్లాడారు. ఫార్మసిస్టులు ప్రజా ఆరోగ్యం పరిరక్షణకు చేసే కృషిని గుర్తించేందుకు జరుపుకుంటారని తెలిపారు. సమాజంలో హెల్త్ కేర్ ప్రొఫెషన్లో ఫార్మసిస్ట్ ప్రముఖ పాత్ర వహిస్తున్నదని తెలిపారు. ఫార్మసిస్టులు నాణ్యమైన మందులు తయారు చేయుట వాటి సామర్థ్యాన్ని నిర్ధారించటంలో, రోగుల ఆరోగ్య సంరక్షణ, సుస్థిర ఆరోగ్య రక్షణ వ్యవస్థలకు మద్దతు ఇవ్వడంలో ఫార్మసిస్టులు కీలక పాత్ర వహిస్తారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధుల నుండి ప్రజలను రక్షించడానికి మందులు, టీకాలు తయారి చేసి వాటిని సరైన రీతిలో ఉపయోగించి రోగులను రక్షించడంలో ఫార్మసిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నట్లు తెలిపారు. ఫార్మసిస్టులు ప్రజా ఆరోగ్య అవసరాలు తీర్చటం ప్రధాన కర్తవ్యమని తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ సి సుబ్బారావు మాట్లాడుతూ ఔషదాల గూర్చి తెలిపారు. వాటి ఔన్యత్యాన్ని తెలిపారు. ఫార్మసిస్టుల ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలిపారు. ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ కె జగదీష్ బాబు మాట్లాడుతూ పార్మసి విద్యార్థులు మెడికల్ కోడింగ్ వంటి ఆధునిక టెక్నాలజిని అభ్యసించి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని కోరారు. ఫార్మసిస్ట్ డే సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. బి భవ్య కన్వీనర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో కళాశాల మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - రేపల్లె

డిఎస్‌పి ఆవుల శ్రీనివాసరావు

ఎగువన కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కృష్ణా నది నీటిమట్టం క్రమేపీ పెరుగుతూ ఉధృతంగా ప్రవహిస్తున్నది. కృష్ణా నది పరివాహక లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు ఇతర శాఖల సమన్వయంతో ముందస్తు చర్యలు చేపడుతుందని తెలిపారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని సూచించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణా నది ఉధృతంగా ప్రవహిస్తుందని అన్నారు. కొల్లూరులో 15 గ్రామా లు, భట్టిప్రోలులో 4 గ్రామాలు, రేపల్లెలో 6 గ్రామాలను లోతట్టు ప్రాంతాలుగా గుర్తించామని అన్నా రు. ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా డ్రోన్ల ద్వారా నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. కొల్లూరు, దోనేపూడి, పోతర్లంక, పల్లిపాలెం, రుద్రవరం గ్రామాల్లో అత్యవసరమైతే బోట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ముంపు గ్రామాల ప్రజలకు పునరావాస కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎవరైనా విపత్కర పరిస్థితుల్లో ఉంటే 100కు ఫోన్ చేసి పోలీసు సేవలు పొందవచ్చని తెలిపారు. విపత్కరమైన పరిస్థితులు ఏమైనా ఉంటే కొల్లూరు 91775 30308, భట్టిప్రోలు 77948 94544, రేపల్లె 95053 22959, రేపల్లె ఆర్‌డిఒ 08648 293795 నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు.

ఊబకాయంపై అవగాహన కల్పించాలి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మాట్లాడుతున్న డాక్టర్ పద్మజ

చిన్నారులకు జింక్ ఫుడ్ ఇవ్వడం వలన వచ్చే ఊబకాయం, ఇతర అనర్థాల గురించి తల్లిదండ్రులకు అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలని ద్రోణాదుల పిహెచ్‌సి డాక్టర్ పద్మజ సూచించారు. ఐసిడిఎస్ సూపర్ వైజర్ కె పద్మ ఆధ్వర్యంలో స్థానిక విలేజ్ క్లినిక్ వద్ద పోషణ మహా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఊబకాయం ఉన్న పిల్లలకు ఎటువంటి ఆహారం ఇవ్వాలో అవగాహన కల్పించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బేబీ, ద్రోణాదుల సెక్టార్ అంగన్‌వాడీ కార్యకర్తలు సునీత, రాణి, పాల కుమారి, అంకమ్మ, పద్మ, అచ్చాయమ్మ, పరిశుద్ధం పాల్గొన్నారు.

ఎంపిడిఒ రవిబాబును సత్కరిస్తున్న కార్యాలయ సిబ్బంది

ఎంపిడిఒ రవిబాబు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - రేపల్లె

ఎంపిడిఒగా సిహెచ్ రవిబాబు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గుంటూరు జిల్లా కాకుమాను ఈఒఆర్‌డిగా పని చేస్తూ పదోన్నతపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, కార్యదర్శులు ఆయనను అభినందించారు. గతంలో ఎంపిడిఒగా పనిచేస్తున్న శోభారాణి గత మే నెల 31న ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుండి ఆ పోస్టు ఖాళీగా ఉంది. ప్రస్తుతం రమేష్ బాబు ఇన్చార్జి ఎంపిడిఒగా బాధ్యతలు నిర్వహిస్తుండగా ఆయన నుండి రవిబాబు బాధ్యతలు స్వీకరించారు.

మొక్కలు నాటుతున్న చిన్ని శ్రీనివాసరావు, రవీంద్ర

పర్యావరణ రక్షణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి - అద్దంకి

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోగలిగితే అంటు వ్యాధులు రాకుండా ఉంటాయని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ చిన్ని శ్రీనివాసరావు అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్ ఏక్ గంట కార్యక్రమంలో భాగంగా కోర్టు సముదాయాలు, రెవెన్యూ భవనాలు, ఎంపిడిఒ కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ఆ ప్రాంతాల్లో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, శానిటేషన్ సెక్రటరీలు, మెప్మా సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

బాలసుబ్రమణ్యం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

సినీ చరిత్రలో 'బాలు'ది చెరగని ముద్ర

ప్రజాశక్తి - బాపట్ల

ప్రపంచ చలనచిత్ర సంగీత రంగంలో ఏ గాయకుడు సాధించని ఘనత సాధించిన మహా గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అని సాహితి భారతీయ అధ్యక్షులు రావూరి నరసింహవర్మ అన్నారు. ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం 5వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బాలు దాదాపు 11 భాషల్లో 40 వేలకుపైగా పాటలు పాడి ప్రపంచ రికార్డు సృష్టించారని అన్నారు. ప్రజాకవి డాక్టర్ ఎస్ శ్రీనివాస్ మాట్లాడారు. కార్యక్రమంలో సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రిరావు, కోశాధికారి ఆదం షఫీ, ఎం జాకబ్, కస్తూరి శ్రీనివాసరావు, దగ్గుమల్లి శామ్యూల్, బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి, కె కాళిదాసు పాల్గొన్నారు.

27న 'చంద్రమౌళీయం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - అద్దంకి

చారిత్రిక పరిశోధకులు విధ్వాన్ జ్యోతి చంద్రమౌళి రచించిన చంద్రమౌళియం వజ్రోత్సవ సంచిక ఆవిష్కరణ మేదరమెట్ల రోడ్డులోని ఎస్‌వి కన్వెన్షన్‌లో శనివారం నిర్వహించనున్నట్లు జానపద కళా పీఠం బాధ్యులు తెలిపారు. కార్యక్రమానికి గుంటూరు మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు, క్రాంతి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు చదలవాడ ఫణీంద్ర బాబు హాజరవుతారని తెలిపారు.

స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, జేసీ

విమానాశ్రయ స్థలం పరిశీలన

ప్రజాశక్తి-కొత్తపట్నం

మండలంలోని ఆలూరు గ్రామ పరిధిలో విమానాశ్రయంకు కేటాయించిన భూములను కలెక్టర్ పి.రాజబాబు పరిశీలించారు. గురువారం ఆలూరు గ్రామ పరిధిలో విమానాశ్రయానికి ప్రతిపాదించిన భూములను జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణతో కలిసి కలెక్టర్ రాజాబాబు. పరిశీలించారు. ఈ భూములకు సంబంధించిన మ్యాపును పరిశీలించారు. కలెక్టర్ వెంట ఇంచార్జి ఆర్డీఓ కళావతి, తహసిల్దార్ శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న దృశ్యం

'మలినేని'లో ఘనంగా ఫార్మసీ డే వేడుకలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం కనుమల్ల దగ్గర ఉన్న మలినేని లక్ష్మయ్య ఫార్మసీ కళాశాలలో గురువారం ఫార్మసి డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల విద్యార్థులు శింగరాయకొండకు వచ్చి ఫార్మసీ డే సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ నుంచి కందుకూరు రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. కందుకూరు రోడ్డు వద్దమానవహారం ఏర్పాటు చేశారు. వేడుకల్లో భాగంగా ఫార్మసీ కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు, ఫార్మసిస్టులు ప్రజల్లో సామాజిక అవగాహన కల్పించడానికి ర్యాలీలు, సెమినార్లు నిర్వహించారు. మలినేని లక్ష్మయ్య కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్.సాయిబాబుతో పాటు మలినేని కాలేజెస్ డైరెక్టర్ డాక్టర్ ఏ.గోపాలకష్ణమూర్తి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.వెంకటేశ్వర్లు, ఇతర స్టాఫ్ ఈ యొక్క ర్యాలీలో పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా శింగరాయకొండలోని ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ఎన్.వంశీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అక్కడ డాక్టర్ వంశీధర్ కేకును కట్ చేసి విద్యార్థులకు ఫార్మసి డే శుభాకాంక్షలు తెలియజేశారు. మలినేని లక్ష్మయ్య ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలు చేయటం చాలా ఆనందకర మని ప్రభుత్వ వైద్యులు డాక్టర్ వంశీధర్ వివరించారు.

హెచ్-1బి వీసా ఆంక్షలను ఎత్తివేయాలి

ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ డిమాండ్

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

అమెరికా ప్రభుత్వం నూతనంగా హెచ్ -1బి వీసాలపై విధించిన ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని విద్యార్థి, యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం ఒంగోలు నగరంలోని రంగారాయుడు చెరువు వద్ద ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ నగర కమిటీల ఆధ్వర్యంలో విద్యార్థులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఎస్ఎఫ్ఐనగర నాయకుడు రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో డివైఎఫ్ఐజిల్లా కార్యదర్శి కె. ఎఫ్ బాబు మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాల వల్ల భారత వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలు దెబ్బతిన్నాయని, ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తాజా నిర్ణయం ప్రకారం హెచ్ -1బి వీసా పొందాలంటే 1 లక్ష డాలర్లు (సుమారు రూ 88 లక్షలు) చెల్లించాల్సి వస్తుందని, దీనివల్ల అమెరికాలో చదువు, ఉద్యోగాల కోసం వెళ్ళే భారతీయ యువత కలలు భగ్నమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భారత యువతకు ఇలాంటి ప్రతికూల పరిస్థితులు

విద్యార్థులతో మాట్లాడుతున్న కెఎఫ్.బాబు

ఎదురవుతున్నప్పుడు, దేశ ప్రయోజనాలు కాపాడేలా కేంద్ర ప్రభుత్వం ముందుకు రావాలని బాబు డిమాండ్ చేశారు. దేశంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి, కొత్త పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్షుడు పి. కిరణ్, నాయకులు సురేష్, సుబ్బారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రణభేరికి తరలిన ఉపాధ్యాయ నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ



గుంటూరు రణభేరి మహాసభకు చేరుకున్న ప్రకాశం జిల్లా నాయకత్వం

గుంటూరులో జరుగుతున్న యుటిఎఫ్ రణభేరి మహాసభకు గురువారం నాడు ప్రకాశం జిల్లాకు చెందిన సుమారు 550 మంది ఉపాధ్యాయులు భారీగా తరలారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా రాష్ట్ర సంఘం ఈ మహాసభను గుంటూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల నుండి రణభేరి బైకు జాతా సాగి, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న జీతభత్యాల బకాయిలు, 12వ పీఆర్సీ, డీఏలు, జడ్పిపిఎఫ్ అమౌంట్లు, కారుణ్య నియామకాలు, కాంట్రాక్ట్-ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ వంటి డిమాండ్లపై చైతన్యం కలిగించినా, ప్రభుత్వం మాత్రం కనీసం చర్చలకు కూడా రాలేదని నాయకులు మండిపడ్డారు. 12వ పీఆర్సీ కమిషన్ వేయడం, కనీసం 30 శాతం ఫిట్‌మెంట్ ప్రకటించడం.11వ పీఆర్సీ బకాయిలు, నాలుగు డీఏలు, సి పి ఎస్ -జి ఎల్ ఐ -జడ్పి పి ఎఫ్ డ్యూస్, సుమారు 30 వేల కోట్ల బకాయిలపై రూట్ మ్యాప్ ప్రకటించడం, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను, ఎంటీఎస్ ఉపాధ్యాయులను రెగ్యులర్ చేయడం,మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు ఇవ్వడం,ఉద్యోగుల ఆరోగ్య బీమా హెల్త్ కార్డు పరిమితిని 5 లక్షల రూపాయలకు పెంచడం.ప్రకాశం జిల్లాలో 600 పైచిలుకు ఎస్జిటి ఖాళీలు వెంటనే డీఎస్సీ ద్వారా భర్తీ చేపట్టాలని డిమాండ్ చేశారు.అదనంగా ఉపాధ్యాయులపై బోధనేతర పనులు అధికమవడం, ఆన్లైన్ రిపోర్టులు, ఎఫ్ఏ వన్ మార్కులు, ఎఫ్ఎల్ఎన్ -ట్రైనింగ్‌లు, మెగా పిటిఎం, యోగా ఆంధ్ర వంటి కార్యక్రమాలతో బోధనకు ఆటంకం కలుగుతోందని బోధనేతర పనులను తప్పించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం సంఘాలతో చర్చలు జరపకపోతే, ఏపీ ఎన్జీవో, ఫ్యాప్టోతో కలిసి మరోసారి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతాం అని యుటిఎఫ్ నాయకులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొమ్మోజు శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, ప్రధాన కార్యదర్శి డి. వీరాంజనేయులు, ఇతర నేతలు జి. ఉమామహేశ్వరి, ఎం. చిన్నస్వామి, సిహెచ్. ప్రభాకర్ రెడ్డి, ఎం. సంధ్యారాణి, పి. ఉషారాణి, రమణ మూర్తి, ఎం. రాము, ఉమా మహేశ్వరరావు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

దసరా సెలవులు విషాదం కానీయొద్దు

ప్రజలకు ఎస్పీ హర్షవర్ధన్ రాజు సూచన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

దసరా సెలవుల్లో సరదా కోసం ఈతకు వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకొని... మీ కుటుంబ సభ్యులకు గర్భశోకాన్ని కల్గించవద్దని ప్రకాశం జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ప్రకాశం జిల్లాలోని వాగులు, వంకలు, చెరువులు, కుంటలు, కాలువలు పూర్తిగా నిండిపోయాయన్నారు. నీటి మట్టం పెరగడం వల్ల అనేక చోట్ల ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినట్లు గమనించబడిందన్నారు. దసరా సెలవుల నేపథ్యంలో గ్రామాలు, పట్టణాల శివార్లలో ఉన్న చెరువులు, బావులు, కాలువల్లో పిల్లలు, యువకులు ఈతకు వెళ్లడం వల్ల ప్రమాదకరమైన ఘటనలు జరగొచ్చని ఎస్పీ హెచ్చరించారు.

ప్రాధాన్యతా క్రమంలో చెల్లింపులు

పిఆర్ఐ ఇఇ విజయకుమార్

విజయకుమార్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ప్రభుత్వం చేపట్టిన పలు అభివద్ధి పనులకు సంబందించిన బిల్లులు ప్రాధాన్యత క్రమంలో చెల్లిస్తున్నట్లు ఇటీవల బాధ్యతలు చేపట్టిన పంచాయతీ రాజ్ ఇన్స్టిట్యూషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.విజయకుమార్ తెలిపారు. ఇఎన్సి నుంచి బదిలీ పై వచ్చిన ఆయన గురువారం నాడు ప్రజాశక్తితో మాట్లాడారు. ఒంగోలు డివిజన్ పరిధిలో ప్రభుత్వం అమలు చేస్తున్న పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ పనులు సమగ్రంగా నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

డి3 పరిధిలో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కర్నూలు రోడ్డు, శ్రీనగర్ కాలనీ, భారత్ పెట్రోల్ బంక్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ మరమ్మతుల కారణంగా విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని టౌన్ విద్యుత్ డి.ఇ.ఇ. కె.వి.పి. రంగారావు తెలియజేశారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

జంగిల్ క్లియరెన్స్ పనుల్లో నగరపాలక సంస్థ సిబ్బంది

నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో

జంగిల్ క్లియరెన్స్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు "ఏక్ దిన్ - ఏక్ గంటా ఏక్ సాథ్" కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలోని ఒకటవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ దగ్గర "జంగల్ క్లియరెన్స్" కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా అందరం కలిసి స్వచ్ఛత కోసం ఒక గంట శ్రమదానం అనే నినాదం తో (ఏక్ దిన్ - ఏక్ గంటా-ఏక్ సాద్) లో భాగంగా నగరం లో గల అన్ని సచివాలయ సెక్రటరీలు, ఎన్‌జిఒ సంస్థలు, బ్యాంకు ఉద్యోగస్తులు మరియు ప్రజల భాగస్వామ్యంతో జంగల్ క్లియరెన్స్ చేస్తున్నట్లు తెలిపారు. నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, త్వరలోనే మన ఒంగోలు నగరం ని ప్లాస్టిక్ ఫ్రీ నగరం గా మార్చుటానికి ప్రజలందరూ అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థ శానిటరీ విభాగంలో మెరుగైన పనితీరు చేసిన శానిటరీ వర్కర్లకు మేయర్, కమిషనర్ శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మెప్మా పీడీ శ్రీహరి, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరీ సూపెర్వైజర్లు పిచ్చయ్య, బాబ్జీ, శానిటరీ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల మహాసభలకు సమాయత్తం

ఆహ్వాన సంఘం ఏర్పాటు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ) 15వ రాష్ట్ర మహాసభలకు ఆహ్వాన సంఘం ఏర్పడింది. నవంబర్ 15, 16 తేదీలలో ఒంగోలు నగరంలో నిర్వహించనున్న ఈ మహాసభలకు గురువారం నాడు సన్నాయత్తసభ నిర్వహించారు. సంఘ నాయకులు కె సుబ్బరాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షులు సిహెచ్. శరత్ మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులు పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే కీలక సేవలందిస్తున్నప్పటికి ప్రభుత్వాలు శ్రమకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని విమర్శించారు. మహిళా కార్మికుల పోరాట పటిమకు తాను ప్రత్యక్ష సాక్షినని, ప్రభుత్వాలు కాంట్రాక్టు-ఔట్‌సోర్సింగ్ విధానాలను పెంచుతున్నాయని ఆరోపించారు. మున్సిపల్ వర్కర్స్ రాష్ట్ర మహాసభ విజయవంతానికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రకటించారు.

ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వాలు పని గంటలు పెంచే జీవోలను ప్రవేశపెట్టి, రాత్రి పూట మహిళా కార్మికులను పనిలోకి

మాట్లాడుతున్న శరత్

దించే చట్టాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. 12వ పిఆర్సి, డీఏలు, సరెండర్ లీవులు వంటి అంశాలపై ఈ మహాసభలో చర్చించి భవిష్యత్ పోరాటాలకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కాలం సుబ్బారావు, ఎం. రమేష్ మాట్లాడుతూ - కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్లకు అనుకూలంగా మార్చుతున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటం అవసరమని స్పష్టం చేశారు.

యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ యూనియన్ ఏర్పడి 40 ఏళ్ల తర్వాత తొలిసారిగా ఒంగోలు నగరంలో రాష్ట్ర మహాసభ జరగడం చారిత్రకమని అభివర్ణించారు. ఈ మహాసభ విజయవంతానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

ఆహ్వాన సంఘం ఎన్నిక..

ఆహ్వాన సంఘ గౌరవాధ్యక్షునిగా డాక్టర్ అనపర్తి శ్రీనివాసరావు (స్విమ్స్ హాస్పిటల్ చైర్మన్), అధ్యక్షునిగా ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షులు సిహెచ్. శరత్, ప్రధాన కార్యదర్శిగా చీకటి శ్రీనివాసరావు (మున్సిపల్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు), కోశాధికారిగా కొర్నెపాటి శ్రీనివాసరావు (మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి)లు నియమితులయ్యారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో సీఐటీయూ నాయకులు, మున్సిపల్ యూనియన్ కమిటీ సభ్యులు, అభివద్ధి కమిటీ సభ్యులు కమిటీలో భాగమయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు, సీఐటీయూ ఒంగోలు నగర కన్వీనర్లు టీ. మహేష్, బి.వి.రావు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు తంబి శ్రీనివాసులు, ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్. రాంబాబు, యూనియన్ నాయకులు పి కోటేశ్వరరావు, పి ప్రసాద్, ఇ పద్మ, కె సామ్రాజ్యం, కె మోహన్ రావు, ఆర్ శ్రీనివాసరావు, వై రవి, టి ఆవులయ్య, రఫీ, రూబేన్, ఇ ఆంజనేయులు, ఎన్ వెంకటేశ్వర్లు, యు కుమారి తదితరులు పాల్గొన్నారు.

కరకట్ట అభివృద్ధిపై ఎందుకు దృష్టి సారించరు?

కొల్లూరు వద్ద దెబ్బతిన్న కరకట్ట రహదారి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

ప్రతి ఏట కృష్ణా నదికి సంభవించే వరదలతో లంక గ్రామాల ప్రజల పాడి, పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది. అదే రీతిలో కరగట్టకు 11 లక్షల క్యూసెక్కులకు పైగా వరద నీటిని విడుదల చేస్తే కరకట్ట పొర్లి గండ్లు పడే ప్రమాదం ఉంది. 2019లో కృష్ణా నదికి సంభవించిన వరదకు ఓలేరు, పల్లెపాలెం వద్ద కరకట్టకు గండిపడి రేపల్లె, భట్టిప్రోలు మండలాల్లో గ్రామాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని అప్పటి ప్రభుత్వం కృష్ణా నదికి ఇరువైపులా ఉన్న కరకట్టను అభివృద్ధి పర్చి వరదలు తట్టుకునే విధంగా కట్ట ఎత్తు పెంచి దానిపై డబల్ లైన్ రహదారిని ఏర్పాటు చేయాలని భావించారు. నిధులు కేటాయించారు. ఆ మేరకు విజయవాడ నుండి పెనుమూడి, పులిగడ్డ వరకు కరకట్ట అభివృద్ధిపరిచేందుకు స్వీకారం చుట్టారు. కానీ కొన్ని సాంకేతిక కారణాలు, కోర్టు కేసులతో పెనుమూడి వైపు ఉన్న కట్ట పూర్తిగా అభివృద్ధి జరగలేదు. విజయవాడ వారధి నుండి పెద కొండూరు వరకు రహదారి నిర్మించి అక్కడ నుండి కిలోమీటరు మేర పనులు నిలిచిపోయాయి. అక్కడి నుండి కొల్లూరు వరకు కరకట్ట అభివృద్ధి పరచి డబల్ లైన్ నిర్మాణం చేపట్టారు. ఈ ప్రాంతంలో అర కిలోమీటర్ వరకు కరకట్ట ప్రక్కనున్న రైతు భూ సేకరణకు వ్యతిరేకించడంతో పనులు నిలిచిపోయాయి. కొల్లూరు లాక్ సెంటర్ నుండి ధోనేపూడి వరకు కట్ట అభివృద్ధిపరిచి రహదారి నిర్మించారు. తిరిగి మరల దోనేపూడి నుండి భట్టిప్రోలు మండలం పెదపులివర్రు వరకు వివిధ రకాల సాంకేతిక కారణాలు కోర్టు కేసులతో కరకట్ట పనులు నిలిచి పోయాయి. తిరిగి పెదపులివర్రు గ్రామం బయట నుండి రేపల్లె మండలం రావి అనంతవరం బైట వరకు రహదారిని విస్తరించి ఎత్తు పెంచి రహదా నిర్మించారు. అక్కడి నుండి సుమారు అర కిలోమీటర్ బ్రిడ్జి వరకు పనులు నిలిచిపోయాయి. కరకట్ట రహదారిని విస్తరించి ఎత్తు పెంచి అభివృద్ధి పర్చినప్పటికీ ఓలేరు, పల్లెపాలెం గ్రామం వద్ద 2009లో సంభవించిన వరదకు గండిపడిన ప్రాంతంలో రహదారి కృంగిపోయి పల్లపు ప్రాంతంగా ఉంది. ఈ ప్రాంతంలో గతేడాది వచ్చిన వరదకు ఈ పల్లపు ప్రాంతంలో నీరు పారుతుందనే భావనతో అధికారులు ఒకవైపు ఇసుక గోతాలు నింపారు. వెల్లటూరు, పెదపులివరు గ్రామాల మధ్య, వెల్లటూరు, దోనేపూడి గ్రామాల మధ్య అభివృద్ధికి నోచుకోని కరకట్ట పలు ప్రాంతాల్లో వరద నీటికి మునిగిపోయే పరిస్థితులు ఉన్నాయి. వరద సంభవిస్తే ఈ ప్రాంతాల్లో ఆయా గ్రామాల ప్రజలు అధికారులతో కలిసి స్వచ్ఛందంగా ట్రాక్టర్లతో ఇసుక మట్టిని తరలించి గోతాలకు నింపి కరకట్టపై అడ్డుగోడలు ఏర్పాటు చేసుకోవాల్సిన దుస్థితి ప్రతి ఏట ఎదురవుతుంది.

కరకట్ట అభివృద్ధిపరిస్తే తగ్గనున్న ఆందోళన

కొల్లూరు నుండి పెనుమూడి వరకు ఆయా ప్రాంతాల్లో అభివృద్ధికి నోచుకోక వివిధ కారణాలతో నిలిచిపోయిన కరకట్ట అభివృద్ధి చేసి పటిష్ట పర్చేందుకు ప్రభుత్వం దృష్టి సారిస్తే ప్రతి ఏట నదికి సంభవించే వరద కారణంగా అధికారులు, కరకట్ట బయట ఉన్న గ్రామాల ప్రజల్లోను ఆందోళన తగ్గుతుంది. గత అనుభవాల దృష్ట్యా కృష్ణా నదికి వరద పూర్తిస్థాయిలో సంభవించదు అనేది అనాలోచితం. ఏమాత్రం వరద ప్రవాహం విడుదలైన గుంటూరు, బాపట్ల జిల్లాల అధికారులు ఆయా శాఖల సిబ్బందిని అప్రమత్తం చేసి రోజుల తరబడి విధులు కేటాయించి ప్రభుత్వ ధనాన్ని వెచ్చించాల్సి వస్తుంది. దీనివలన వందల మంది ఉద్యోగులు నిద్ర హారాలు మాని విధులు నిర్వహించాల్సిన దుస్థితి కనిపిస్తుంది. కొల్లూరు నుండి నిలిచిపోయిన కరకట్టను పటిష్ట పరిచే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించి కరకట్టను అభివృద్ధి చేస్తే కొంతమేరకైనా కరకట్ట వలన పొంచి ఉన్న ప్రమాదం నివారించ గలుగుతారు. ఈ కరకట్టపై పెనుమూడి నుండి నేరుగా విజయవాడ వరకు రాకపోకలు కొనసాగించేందుకు వీలు కలుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. కరకట్ట పటిష్టపర్చి అభివృద్ధి చేయడం వలన వరదలకు నష్టం తగ్గటంతో పాటు రాకపోకలకు వీలు కలుగుతుందని, ఉన్నతాధికారులు ప్రజా ప్రతినిధులు దృష్టి చారించి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

కరకట్టపై వేసిన ఇసుక కట్టలు పరిశీలిస్తున్న కలెక్టర్ (ఫైల్)

మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ ఉమామహేశ్వర్

సైబర్ మోసాలపై అవగాహన

ప్రజాశక్తి - చీరాల

సైబర్ నేరాలు ఆర్థికపరమైన మోసాలపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కల్పించాలని ఎస్పీ బి ఉమామహేశ్వర్ అన్నారు. నూతనంగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాక సాధారణ తనిఖీల్లో భాగంగా చీరాల రూరల్ (ఈపురుపాలెం) పోలీసు స్టేషన్‌ను గురువారం తనిఖీ చేశారు. స్టేషన్‌లోని ఎస్‌హెచ్‌ఓ, రైటర్, కంప్యూటర్ విభాగం, రికార్డులు భద్రపరిచే గదులు, మహిళా హెల్ప్‌డెస్క్‌తో పాటు ప్రాంగణాన్ని పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. నేరాల నిరోధంపై చర్చించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. రుణాలు, స్కీముల పేరిట ప్రజలను మోసం చేసే సైబర్ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. మహిళలు, చిన్నపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు. నాటు సారా తయారు చేసినా, గంజాయి విక్రయించినా, రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శక్తి టీం ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతున్న ప్రదేశాలను గుర్తించామని, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలపై అధ్యయనం కొనసాగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో రూరల్ సీఐ శేషగిరిరావు, ఎస్ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటి కలెక్టర్ విజయజ్యోతి

ఓటర్ల జాబితా నవీకరణ

ప్రజాశక్తి - అద్దంకి

ఓటర్ల జాబితా నవీకరణ చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజయ జ్యోతి కుమారి తెలిపారు. స్థానిక తహశీల్దారు కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించారు. అధికారులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

స్మార్ట్ కార్డులు అందజేస్తున్న ఎంపిడిఒ వరుధిని

స్మార్టు కార్డులు పంపిణీ

ప్రజాశక్తి - అద్దంకి

చిన కాశీగా ప్రసిద్ధిగాంచిన శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో ఎంపిడిఓ వరుధిని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్మార్ట్ రేషన్ కార్డులను' పంపిణీ చేశారు. స్మార్ట్ కార్డు ద్వారా బహుళ ప్రయోజనాలు పొందవచ్చని లబ్ధిదారులకు వివరించారు. స్థానిక ఎస్సీ కాలనీలో స్వచ్ఛత హి సేవ, ఏక్ దిన్, ఏక్ సాత్, ఏక్ గంట కార్యక్రమంలో కాలనీ వాసులతో సమావేశం అయ్యారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని ప్రధాన ఇంటి పరిసరాల్లో చెత్త వలన రాకపోకలకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. మణికేశ్వరం గ్రామాన్ని స్వచ్ఛ మణికేశ్వరంగా అందరూ కలిసికట్టుగా అడుగులు వేయాలని సూచించారు. కార్యక్రమంలో ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా, బడావలి, ఆదినారాయణ, ఈసు, మాథ్యూస్, రూబేను, బలరామిరెడ్డి, వర్ధనరావు, పున్నయ్య, ఫకీర్, తిమోతి, ప్రకాష్, అనీల్ పాల్గొన్నారు.

ప్రకృతి వనరుల కేంద్రం ప్రారంభం

మాట్లాడుతున్న వెలుగు ఎపిఎం సుబ్బారావు

ప్రజాశక్తి - చినగంజాం

మండలంలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రంను డిపిఎంయు మోహన్, ఎపిఎం సుబ్బారావు సంయుక్తంగా గురువారం ప్రారంభించారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేయడానికి అవసరమైన అమృతాలు, కషాయాలు, గ్రోత్ ప్రమోటర్స్, బ్లూ, యెల్లో జిగురు అట్టలు, లింగాకర్షక బుట్టలు, పిఎండిఎస్, కిచెన్ గార్డెన్ కిట్స్ ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎపిఎం సుబ్బారావు మాట్లాడారు. 'గ్రామ సంఘం సమావేశాల్లో ప్రకృతి వ్యవసాయంపై విస్తృతంగా చర్చలు జరగాలి. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయ ఆహారం తీసుకునే అలవాటు చేసుకోవాలి' అని సూచించారు. మోహన్ మాట్లాడుతూ 'ప్రతి ఒక్కరూ తమ ఇంటి ఆవరణలో కిచెన్ గార్డెన్ వేసుకొని పురుగు మందులేని ఆహారం తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బిఆర్‌సి యజమాని పూల విజయ ఆనంద్ కుమార్, చీరాల డివిజన్ మాస్టర్ ట్రైనర్ భారతి, సిసి శ్రీలక్ష్మి, విఓఎలు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : మండలంలోని అద్దేపల్లిలో ప్రకృతి వ్యవసాయ వనరుల కేంద్రాన్ని ప్రాజెక్టు మేనేజర్ సయ్యద్ అక్తర్ హుస్సేన్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులకు ఖర్చులు తగ్గటమే కాక ఆరోగ్యవంతమైన ఉత్పత్తులు పండించ వచ్చని అన్నారు. మన ప్రాంతంలో లభించే ఆకులు, అలములతో జీవామృతం, ఘన జీవామృతం తయారు చేసుకొని పంటలపై పిచికారి చేసి నాణ్యమైన ఉత్పత్తులు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో నాయకులు తూనుగుంట్ల సాయిబాబా, ఎడ్ల జయశీలరావు, ఎఒ బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ కేంద్రం ప్రారంభిస్తున్న దృశ్యం

వైద్య శిబిరాన్నీ ప్రారంభిస్తున్న కూటమి నాయకులు

మహిళలకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - పర్చూరు

మండల కేంద్రమైన పర్చూరులోని ఆరోగ్య కేంద్రంలో స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ (ఎస్ఎన్ఎస్‌పిఎ) క్రింద మెగా వైద్య శిబిరం గురువారం నిర్వహించారు. ఇన్చార్జి ఎంపిడిఒ వెంకట్ స్వామి, డిప్యూటి ఎంపిడిఒ కె సత్యనారాయణ, ఎపి మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సంసుద్దీన్, సిహెచ్‌సి డైరెక్టర్ ఎం హరి ప్రసాదరావు వైద్య శిబిరం ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్యం కొరకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వరకు వైద్య శిబిరాలు జరుగుతాయని చెప్పారు. సిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సౌమ్య, డిసి హెచ్ఎస్ పద్మావతి, డాక్టర్ గురు మహేశ్వరరెడ్డి, డాక్టర్ అరుణ కుమార్, డాక్టర్ నయిన, డాక్టర్ ఆలీ, డాక్టర్ సత్యదీప్తి, డాక్టర్ దాసరి చంద్రశేఖరరావు, డాక్టర్ బి శ్రీనివాసరావు, ఆకుల శ్రీనివాసరావు, అడపాలకృష్ణ పాల్గొన్నారు.

వైద్య శిభిరం ప్రారంభిస్తున్న సర్పంచి మల్లిక

భట్టిప్రోలు : మహిళలు ఆరోగ్యంగా ఉంటే యావత్ సమాజం ఆరోగ్యంగా, పరిశుభ్రంగా ఉంటుందని సర్పంచ్ గరిగపాటి మల్లికా వెంకటేశ్వరరావు అన్నారు. గొరిగపూడిలో వెల్లటూరు పిహెచ్‌సి, ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన, ఉచిత వైద్య శిభిరం నిర్వహించారు. సర్పంచ్ మల్లికా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. పిహెచ్‌సి వైద్యులు జి అబ్రహం లింకన్ మాట్లాడారు. వైద్యశిభిరంలో 70మందికి వైద్య పరిక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ కార్యదర్శి శ్రీనివాసరావు, అంగన్‌వాడి కార్యకర్తలు నళిని, కృష్ణ కుమారి, భూదేవి, ఆరోగ్య సిబ్బంది స్వాతి, నాగరాజ కుమారి, మాధవి, ద్వారక పాల్గొన్నారు.

డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న చైర్మన్ సాంబశివరావు

అభివృద్ధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - చీరాల

మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు జలమ్మా గుడి వద్ద నిర్మాణంలో ఉన్న వాటర్ ట్యాంక్ పనులు, డ్రెయిన్ నిర్మాణం, యానది ప్రైమరీ స్కూల్ పరిస్థితిని పరిశీలించారు. ఆయన వెంట శ్రీనివాసరెడ్డి, డీఈఈ రఘురాం, ఏఈ, వాటర్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

కొట్టుకొచ్చిన మృతదేహం

ప్రజాశక్తి - బాపట్ల

సూర్యలంక పొగురు వద్ద సముద్రంలో గురువారం కొట్టుకొచ్చిన మృతదేహం మండలంలోని నందిరాజు తోటకు చెందిన జవ్వారి వీరభద్రరావు ఏలియస్ వీరభద్రయ్య (62)గా పోలీసులు గుర్తించారు. గ్రామానికి చెందిన ఆయన కిరాణా వ్యాపారం చేస్తుంటాడని పోలీసులు తెలిపారు. ఒంటరిగా జీవిస్తున్న ఆయన జీవితంపై విరక్తి చెంది మూడు రోజుల క్రితం తమ టివిఎస్ బండిపై నాగరాజుకాల్వ వద్దకు వచ్చి బండిని కాల్వ కట్టపై పెట్టి కాలువలో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. తాజాగా సూర్యలంక పొగురు వద్ద ఆయన మృతదేహం కొట్టుకు వచ్చినట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజాశక్తి
7
శుక్రవారం 26 సెప్టెంబర్ 2025

ప్రజల ఆరోగ్యానికి పరిశుభ్రతే సోపానం

ప్రజాశక్తి - చీరాల

పరిసరాల పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యానికి సోపానమని కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ అన్నారు. స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. నెహ్రూ కూరగాయల మార్కెట్ కూడలి నుండి క్లాక్ టవర్ వరకు రోడ్డు శ్రమదానం ద్వారా శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతని తెలిపారు. ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రతి ఇల్లు, ప్రతి వీధి శుభ్రంగా ఉండాలని తెలిపారు. చెత్త ఎక్కడపడితే అక్కడ వేయకుండా తడి చెత్త, పొడి చెత్తగా వేరుచేసి మున్సిపల్ సిబ్బందికి అందజేయాలని తెలిపారు. పచ్చని చెట్లు ప్రగతికి మెట్లని అన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. చెట్లను పెంచటం వలన పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించాలని తెలిపారు. ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నయంగా వస్త్రంతో తయారు చేసిన సంచులు మాత్రమే వాడాలని అన్నారు. నెహ్రూ కూరగాయల మార్కెట్ నుండి క్లాక్ టవర్ వరకు ఉన్నటువంటి ప్రతి షాపును తనిఖీ చేశారు. షాపులో ప్లాస్టిక్ వాడకం ఉందా లేదాని షాపు యజమానులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి స్వచ్ఛ బాపట్ల దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం క్లాక్ టవర్ కూడలిలో ఏర్పాటు చేసిన మానవ హారంలో పాల్గొని స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనర్

రోడ్డు శుభ్రం చేస్తున్న కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

అబ్దుల్ రషీద్, తహశీల్దారు గోపికృష్ణ, మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, మున్సిపల్ డిఈ రఘురాం, మెప్మా సిఎంఎం డొక్క కొండయ్య పాల్గొన్నారు.

పర్చూరు : ప్రతి ఒక్కరూ తమ చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇన్చార్జి ఎంపిడిఒ వెంకటస్వామి తెలిపారు. మండలంలోని పంచాయతీల్లో ఏక్ దిన్ ఏక్ గంట ప్రోగ్రాం నిర్వహించారు. అన్నంభట్లవారి పాలెంలో పారిశుద్ధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వర్షాకాల సీజన్లో వచ్చే నీటి ద్వారా దోమల పెరిగి వాటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పంచాయతీల్లో పారిశుధ్య కార్యక్రమం ప్రతిరోజు క్రమం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. మురుగు నీటి కాలువలో పూడికలు తీయాలని, నీటి నిల్వల్లేకుండా చూడాలని చెప్పారు. బ్లీచింగ్ చల్లాలని సూచించారు. ప్రజలందరూ పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ కె సత్యనారాయణ, కార్యదర్శి ఎం శ్రీనివాసరావు, సర్పంచి, ఉప సర్పంచ్ పాల్గొన్నారు.

రేపల్లె : పట్టణ ప్రజలు చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా ఇంటింటికి వచ్చి చెత్త సేకరించే పారిశుధ్య కార్మికులకు ఇచ్చి పరిశుభ్రతను కాపాడాలని మునిసిపల్ కమీషనర్ కె సాంబశివరావు పేర్కొన్నారు. పట్టణంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 'ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్ శ్రమదానం నిర్వహించారు. వినాయకుడి గుడి ప్రాంతంలోని పోలీసు క్వార్టర్స్ వద్దనున్న చెత్త పాయింట్‌ను క్లియర్ చేయించారు. అక్కడి మహిళలతో ముగ్గులు వేయించారు. చెత్తను బయట పారవేయకుండా పారిశశుద్య కార్మికులకు ఇస్తామని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరి ఇన్స్‌పెక్టర్ ఆకురాతి రామచంద్రరావు, శానిటేషన్ సెక్రటరీలు, పట్టణ ఆదర్శ వేదిక ప్రసిడెంట్ వై కిషోర్ బాబు పాల్గొన్నారు.

కారంచేడు : పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడానికి కొంత సమయం కేటాయించాలని ఎంపిడిఒ రామ మోహనరావు చెప్పారు. ఏక్ దిన్, ఏక్ గంట, ఎక్ సాత్ ప్రారంభించారు. కార్యాలయ పరిసరాలు శుభ్రం చేశారు. ప్లాస్టిక్ నిషేధిస్తాం అంటూ ప్రతిజ్ఞ చేశారు.

అమృతలూరు : ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్, స్వచ్ఛత హైసేవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇంటూరులో గురువారం శ్రమదానం చేశారు. ఎంపిడిఒ మారుతి శేషమాంబ సిబ్బందితో కలిసి పిచ్చి మొక్కలు పీకి శుభ్రపర్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నినాదంతో పారిశుధ్య నిర్వహణ చేపట్టవచ్చని అన్నారు. పరిసరాలు పరిశుబ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది, హెల్త్ సిబ్బంది, ఎస్‌బిఎం కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.

ఆధార్ నెంబర్ లింకు చేస్తున్న సిబ్బంది

ఆయుష్మాన్ కార్డులకు ఆధార్ లింక్

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని అనంతవరంలో ఆయుష్ మాన్ భారత్ కార్డులుకు ఆధార్ ఒటిపి ద్వారా లింక్ చేశారు. యద్దనపూడి పిహెచ్‌సి సిబ్బంది ఇంటి ఇంటికి వెళ్ళి వివరాలు చెప్పి కార్డులకు లింక్ చేశారు. ఆరోగ్య సిబ్బంది ఆరు టీమలుగా గ్రామం మొత్తం తిరిగి చేశారు. ఎన్‌సిడి జి సుకన్య, రజిత, మీనాక్షి, రేణుక, అదేమ్మ, మృధుల, జ్యోతి, కవిత, మెర్సీ, మరియమ్మ, టి అనిత, నీశేషం, కె జ్యోతి, శోభరాణి, ఆర్‌సిహెచ్ పి సరిత, నాగరాజ, పరిశుద్ధ పాల్గొన్నారు.

పంగులూరు సెంటర్ మీదుగా బూదవాడ బస్సు నడపాలి

ప్రజాశక్తి - పంగులూరు

మండలంలోని బూదవాడ జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులను పాఠశాలకు తరలించేందుకు ఇటీవల అధికారులు అద్దంకి నుండి ఒక ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేశారు. ఆ బస్సు ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు పంగులూరు వస్తుంది. అయితే ఆ బస్సు పంగులూరు సెంటర్లోకి వెళ్లకుండా చిన్నమల్లవరం రోడ్డు మీదుగా వెళుతుంది. పంగులూరు నుండి ఇంకొల్లు వెళ్లే ప్రయాణికులు ఆ బస్సు కోసం ఎదురు చూస్తూ బస్టాండ్ సెంటర్లో ఉంటారు. బస్సు చిన్న మల్లవరం రోడ్డు గుండా వెళ్ళటం వలన ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. చిన్నమల్లవరం రోడ్డులో ఆగిన బస్సును చూసి ప్రయాణికులు పరుగెత్తి వచ్చేలోపే బస్సు వెళ్ళిపోతుందని, ఆ బస్సు తమకు అందటం లేదని ప్రయాణికులు చెబుతున్నారు. ఎప్పుడు ఎటు గుండా వెళుతుందో అర్థం కాక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. బస్సు బస్టాండ్ సెంటర్ గుండా వెళితే సినిమా హాలు ప్రక్కగా ఉన్న రోడ్డు ద్వారా మల్లవరం వెళ్ళవచ్చని, ప్రయాణికులకు కూడా ఇబ్బంది లేకుండా ఉంటుందని చెబుతున్నారు. ఈ విషయమై ఆర్టీసీ అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు సమస్య గుర్తించి బస్సును పంగులూరు బస్టాండ్ సెంటర్ గుండా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సైనిక లాంఛనాలతో జవాను అంత్యక్రియలు

ప్రజాశక్తి - బాపట్ల

జమ్మూ కాశ్మీర్‌లో మృతి చెందిన ఆర్మీ జవాను హావల్దార్ మద్దసాని గోపి కృష్ణ (33) అంత్యక్రియలు గోపి స్వగ్రామమైన మండలంలోని కంకటపాలెంలో అధికార లాంఛనాలతో గురువారం నిర్వహించారు. చిన్న వయసులోనే ఆర్మీలో చేరిన మద్దసాని గోపికృష్ణ హవల్దార్ స్థాయిలో ఆర్మీలో విధులు నిర్వర్తిస్తున్నారని గుంటూరు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా తెలిపారు. అక్కడ జరిగిన సంఘటనలో గోపికృష్ణ ప్రాణాలు కోల్పోయారని నివాళులర్పించారు. ఆయనకు భార్య, మూడేళ్ల కుమార్తె, 11 నెలల కుమారుడు ఉన్నారని తెలిపారు. అధికార లాంచనాలతో జరిగిన ఆర్మీ జవాన్‌కు నివాళులర్పించారు. ఆర్మీ అధికారుల సూచనల మేరకు సూర్యలంక ఎయిర్ ఫోర్స్ అధికారులు సైనిక వందనాలు సమర్పించారు. ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు రూరల్ సిఐ శ్రీనివాసరావు పర్యవేక్షణలో సైనిక లాంఛనాలతో గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి గౌరవ

ఆర్మీ జవాన్ అంత్యక్రియలు

వందనం సమర్పించారు. జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ గుణ షీలా, మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు, సూర్యలంక ఎయిర్ ఫో ర్స్ ఆఫీసర్ మనోజ్ కుమార్ సింగ్, 23వ ఆంధ్ర బెటాలియన్ ఎన్సిసి అధికారులు, మాజీ సైనిక సంక్షేమ సంఘం అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషారెడ్డి, కార్యదర్శి షేక్ మొహినుద్దీన్, సంయుక్త కార్యదర్శి పీటా సారధి, సుంకర శేషగిరిరావు పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు నిధులు మంజూరు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు ప్రత్యేక కృషితో రూ. 2.57 కోట్లు నిధులు మంజూరు చేశారు. నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రెయినేజీలు, కల్వర్టుల నిర్మాణానికి, కలెక్టర్, డిసిపి, ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్, కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ఆమోదం తెలిపి ఉత్తర్వులు జారీ చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఎంఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల కింద రూ.2.57 కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కలెక్టర్ వినోద్ కుమార్ నియోజకవర్గ పర్యటనలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దీంతో స్పందించిన కలెక్టర్ తక్షణమే నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అడుసుమల్లి అంబేద్కర్ నగర్లో కల్వర్టులతో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.50 లక్షలు, అడుసుమల్లి న్యూ ఎస్‌టి కాలనీలో సీసీ రోడ్లు, డ్రెయినేజీ నిర్మాణంకు రూ.50 లక్షలు, అడుసుమల్లి ప్రధానరహదారి సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్ల నిర్మాణంకు రూ.50 లక్షలు, మార్టూరు టీచర్స్ కాలనీలో పెట్రోల్ బంక్ నుండి స్వాతి హౌస్ వరకు సీసీ రోడ్డుతో

అడుసుమల్లిలో నిర్మాణంలో ఉన్న సిమెంటు రోడ్డు

డ్రెయిన్‌కు రూ.12 లక్షలు, చిమ్మిరిబండ ఎస్‌సి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణంకు రూ.15 లక్షలు, మార్టూరులో సీసీ రోడ్డు నిర్మాణంకు రూ.10 లక్షలు, పోపూరి శ్రీనివాసరావు హౌస్ నుండి నాగరాజుపల్లి రోడ్డు వరకు సీసీ రోడ్డుతో డ్రెయిన్‌కు రూ.21 లక్షలు, ఇంకోలు మండలం గొల్లపాలెంలో సీసీ రోడ్డుకు రూ.6 లక్షలు, నక్కలపాలెంలో సీసీ రోడ్డుకు రూ.6 లక్షలు, హనుమోజిపాలెంలో సీసీ రోడ్డుకు రూ.7 లక్షలు, చిన్నగంజాం మండలం కడవకుదురు ఎస్‌సి కాలనీలో సీసీ రోడ్డుకు రూ.10 లక్షలు, పెద్దగంజం పాతగొల్లపాలెంలో సీసీ రోడ్డు, డ్రెయిన్లకు రూ.20 లక్షలు మంజూరు చేశారు.



దాట్ల రాజాను సన్మానిస్తున్న దృశ్యం

పేద విద్యార్థులకు అండగా ఉంటా

ప్రజాశక్తి - పంగులూరు

విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జాతీయ సేవా దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ రికో మ్యాక్స్ కాంట్రాక్ట్ కంపెనీ డైరెక్టర్ దాట్ల రాజా ఎన్నో సేవా కార్యక్రమలు చేసినందుకు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు అభివృద్ధి చెందాలని, దానికి సరైన మార్గం చదివేనని, పేదరికంతో చదువు ఆగకూడదని అన్నారు. అలాంటివారు ఉంటే కచ్చితంగా సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. వృత్తిదారులకు తమ కంపెనీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. మచ్చ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాపురం ఆచారి, రామకృష్ణ, టి నాగేంద్ర ప్రసాద్, రావినూతల శ్రీనివాస్, అద్దంకి పట్టణ అధ్యక్షులు పామర్తి శ్రీనివాసులు, కొండముది బాబూజీ, బొల్లాపల్లి శ్రీనివాసా చార్యులు, మురికిపూడి ఓంకార్ శర్మ, కోటపాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

సూచనలు చేస్తున్న ఆడిటర్ రఫి

యనమదల పంచాయతీ ఆడిట్

ప్రజాశక్తి - యద్దనపూడి

మండలంలోని యనమదల సచివాలయం నందు సీనియర్ ఆడిటర్ రఫీ 2024 -25 ఆర్థిక సంవత్సరానికి సంబంధిచి ఆడిట్ గురువారం చేశారు. నగదు పుస్తకానికి రసీదులకు సరిపోల్చుకొని చూశారు. ఈ సందర్భంగా ఆయన కార్య దర్శి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యాలయం రికార్డులు జాగ్రత్తగా ఉంచాలని, రికార్ధులు క్రమ పద్ధతిలో నిర్వహించాలని కార్యదర్శికి చెప్పారు. కార్యక్రమంలో కార్యదర్శి రాణి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన కల్పిస్తున్న ఈగల్ టీం

మత్తు పదార్థాలతో జీవితం నాశనం

ప్రజాశక్తి - బాపట్ల

యువతను మత్తు పదార్థాలకు ఆకర్షితులైతే జీవితం అంధకారం అవుతుందని ఆర్‌పిఎఫ్ ఎఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. యువతకు మత్తు అలవాటు చేసి కొందరు సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. స్థానిక రైల్వే స్టేషన్ వద్ద ఆటో యూనియన్ డ్రైవర్లకు ఈగల్ టీం, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. మత్తు పదార్థాలతో యువత పెడ దోవపడుతూ జీవితాలు నాశనం చేసుకోవద్దని చెప్పారు. తల్లిదండ్రులను సైతం మానసిక క్షోభకు గురి చేస్తున్నారని అన్నారు. మత్తు పదార్థాలు విక్రయిస్తున్నారని తెలిస్తే పోలీసులు, ఎక్సైజ్ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం తెలిపిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. ఈ సందర్భంగా మత్తుపదార్థాల నిర్మూలనపై గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిఆర్పి హెడ్ కానిస్టేబుల్ దేవమ్మ, కానిస్టేబుల్ స్వప్న, ఈగల్ టీం సభ్యులు పాల్గొన్నారు.

ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న చీకటి శ్రీనివాసరావు

అమెరికా అధిపత్యాన్ని వ్యతిరేకిద్దాం

సిపిఎం పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అమెరికా సామ్రాజ్యవాదం, ట్రంప్ వాణిజ్య యుద్ధ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఒంగోలు నగర కమిటీ పిలుపునిచ్చింది. గురువారం నాడు కేంద్ర కమిటీ ఆదేశాల మేరకు నగరంలోని గాంధీనగర్, మంగమూరు డొంక, జిల్లా పరిషత్ కాలనీ, సత్యనారాయణపురం, గోపాలనగరం తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ట్రంప్ ప్రారంభించిన వాణిజ్య యుద్ధం భారత వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని, టెక్స్టైల్స్, గార్మెంట్స్, పట్టు, ఆక్వా రంగాలు భారీ నష్టాలను ఎదుర్కొంటున్నాయని,ఫలితంగా ఉద్యోగులు, రైతులు, యువత రోడ్డున పడుతున్నారని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను కాపాడే బదులు మోడీ ప్రభుత్వం ట్రంప్‌కు మడుగులుత్తే వైఖరిని అవలంబిస్తోందని ఆరోపించారు. ఇది మన స్వతంత్ర విదేశాంగ విధానానికి, దేశ సార్వభౌమత్వానికి ముప్పు అని ఆయన విమర్శించారు.ట్రంప్ ప్రభుత్వం హెచ్-1బి వీసా పై కఠిన నియమాలు, విద్యార్థులకు అనుకూలం కాని నిబంధనలు విధించడం వల్ల భారతీయులు ఇబ్బందులు పడుతున్నారని, వలస కుటుంబాలు వేదన చెందుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శివర్గసభ్యులు జీ.రమేష్, తంబి శ్రీనివాసులు, ఎస్టీ హుస్సేన్, జీ.ఆదిలక్ష్మి, టీ.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

'పని గంటల పెంపు' నిర్ణయం రద్దు చేయాలి

సిఐటియు డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

రాష్ట్ర ప్రభుత్వం అమలుతలపెట్టిన కార్మిక వ్యతిరేక చట్ట సవరణలను వెంటనే వెనక్కి తీసుకోవాలని సిఐటియు జిల్లా నేతలు డిమాండ్ చేశారు. గురువారం నాడు సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన పారిశ్రామిక ప్రాంతాల సమన్వయ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ అడుగుజాడల్లో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తూ 1948 పరిశ్రమల చట్టాన్ని సవరించడం ద్వారా కార్మికులను బానిసలుగా మలచే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. అసెంబ్లీలో ఆమోదం పొందిన ఈ చట్టం అమలైతే,ఎన్నో త్యాగాలతో సాధించిన కార్మిక చట్టాలు రద్దయినట్టే అవుతాయి అని అన్నారు.పనిగంటలు పెంచటం, విశ్రాంతి సమయాన్ని తగ్గించడం, ఓటీ పెంచటం ఇవన్నీ యాజమాన్యాల దోపిడీకి దారితీస్తాయని ఆయన విమర్శించారు. మహిళలు రాత్రిపూట పనిచేయాలన్న షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్ట సవరణ కూడా వారి భద్రతను ప్రమాదంలోకి నెడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలతో కార్మిక వ్యతిరేక చట్టాలను మరింత దూకుడుగా అమలు చేస్తోందని దుయ్యబట్టారు. దీనికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. కరపత్రాల ద్వారా ప్రచారం చేయాలని, నిరసన ప్రదర్శనలు చేపట్టాలని నిర్ణయించారు. సమావేశంలో బంకా సుబ్బారావు, పి.ఆంజనేయులు, రూబేను, ఉబ్బా ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవల్లో

జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కలెక్టర్ వినోద్‌కుమార్

స్వచ్ఛతాహి సేవల్లో బాపట్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ తెలిపారు. జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం ఆయన కలెక్టరేట్ నుంచి వీక్షణ సమావేశం నిర్వహించారు. స్వచ్ఛతాహి కార్యక్రమాలు జిల్లాలో విరివిగా జరపాలని కలెక్టర్ చెప్పారు. 461 పంచాయతీలలో మురికి కూపాలుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన మాదిరిగా అక్టోబర్ రెండో తేదీ వరకు పారిశుధ్య కార్యక్రమాలను చిత్తశుద్ధితో నిర్వహించాలని అధికారులకు ఆయన మార్గ నిర్దేశం చేశారు. ఆ ప్రాంతాలను శుభ్రం చేసి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. అదే క్రమంలోనే మొక్కలు నాటాలన్నారు. పబ్లిక్ ప్రాంతాలపై ప్రత్యేక దష్టి సారించాలని, వాటిని పరిశుభ్రంగా ఉంచడమే అధికారులకు లక్ష్యం కావాలన్నారు. అన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు క్విజ్, వక్తత్వ, తదితరమైన పోటీలు నిర్వహించాలన్నారు. మున్సిపల్, పంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలోనూ స్వచ్ఛత కార్యక్రమాలు విధిగా జరపాలన్నారు. ఈ కార్యక్రమాలపై ఎంపీడీవోలకు నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు.

పట్టణ గ్రామీణ ప్రాంతాలకు మంజూరైన సామాజిక మరుగుదొడ్లు వేగంగా నిర్మించాలని కలెక్టర్ తెలిపారు. 342 సామాజిక మరుగుదొడ్లు జిల్లాకు మంజూరు కాగా, నేటి వరకు 223 మరుగుదొడ్ల నిర్మాణం మొదలు పెట్టకపోవడం ఏమిటని ఆరా తీశారు. నిజాంపట్నంలో 55 నిర్మాణమే మొదలు పెట్టకపోవడం ఏమిటని వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా నిర్మాణాలు మొదలుపెట్టి పూర్తి చేయాలన్నారు. జిల్లా పరిషత్ సీఈఓ వారంలో మూడు రోజులు సంబంధిత గ్రామాలలో క్షేత్ర పరిశీలన చేయాలన్నారు.ఈ సమావేశంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆయా శాఖల జిల్లా అధికారులు, డీపీఓ ప్రభాకర్‌రావు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి

పొగాకు బోర్డు, వ్యవసాయ నిపుణుల సూచనలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

వచ్చే వ్యవసాయ సీజన్‌లో ఎఫ్ సివి (ఫ్లూ క్యూర్డ్ వర్జీనియా) పొగాకు విస్తీర్ణాన్ని తగ్గించి, రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించడం అత్యంత అవసరమని పలువురు అధికారులు సూచించారు. ఒంగోలు-1 పొగాకు బోర్డు ఆవరణలో గురువారం నాడు ఎఫ్‌సివి పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు - పంటల మార్పిడిపై అవగాహన సదస్సు నిర్వహించారు. పొగాకు బోర్డు రీజినల్ మేనేజర్ ఎస్. రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రైతులకు పలు సూచనలు అందించారు. ఆర్ఎం రామారావు మాట్లాడుతూ కాలానుగుణ మార్పుల కారణంగా పొగాకు రైతులు ఇతర ప్రత్యామ్నాయ పంటల సాగుపై కేంద్రీకరించాలన్నారు.

మాట్లాడుతున్న ఆర్ఎం రామారావు

ముఖ్యఅతిథిగా దర్శి కృషి విజ్ఞాన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్త టి.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పొగాకు పంటకు సమర్థవంతమైన ప్రత్యామ్నాయం మిరప, పత్తి, శనగ, మినుము, పెసర, మొక్కజొన్న వంటి పంటలని, రైతులు ఆ పంటల సాగుకు మొగ్గు చూపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా పంటలు, వాటి వంగడాలు, దిగుబడులు, తెగుళ్లు, పురుగుల నియంత్రణ చర్యలపై రైతులకు సవివరంగా అవగాహన కల్పించారు. పంట మార్పిడి ద్వారా నేల సారవంతత పెరుగుతుందని, పంటల లాభదాయకత మెరుగుపడుతుందని వివరించారు.

జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. శ్రీనివాసరావు, సహాయ సంచాలకులు రమేష్ మాట్లాడుతూ రైతులు పొగాకు సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, తప్పనిసరిగా పంటల మార్పిడి చేయాలని సూచించారు. వేలం నిర్వహణ అధికారి నివేష్ కుమార్ పాండే మాట్లాడుతూ పొగాకు బోర్డు నిర్ణయించిన కోటాకు మించి సాగు చేయవద్దని, అధిక విస్తీర్ణంలో సాగు చేస్తే రైతులు ఆర్థిక సమస్యల్లో పడే అవకాశం ఉందని హెచ్చరించారు. కౌలు రేట్లు పెంచుకొని ఇబ్బందులు తెచ్చుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఒంగోలు-1, ఒంగోలు-2, వెల్లంపల్లి కేంద్రాల పరిధిలోని గ్రామాల రైతులు, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలను విక్రయిస్తే కఠినచర్యలు

ఎస్పీ ఉమామహేశ్వర్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గంజాయి, ఇతర మాదకద్రవ్యాలను విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ బి ఉమామహేశ్వర్ హెచ్చరించారు. గురువారం జిల్లా ఎస్పీ వెదుళ్ళపల్లి, సిసిఎస్ పోలీస్ స్టేషన్ లను, పోలీస్ డాగ్ స్క్వాడ్ భవనాన్ని, స్థానికంగా ఉన్న పోలీస్ పెట్రోల్ బంక్ ను స్వయంగా పరిశీలించారు. ముందుగా వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ , దాని పరిసరాలను, అనంతరం సీసీఎస్ స్టేషన్‌ను పరిశీలించారు. స్టేషన్ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశమై వారు నిర్వహిస్తున్న విధులు, శాఖాపరంగా వారికి ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌లోని మహిళా సహాయ డెస్క్ వద్ద విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ అధికారిని అడిగి, ఆమె పనితీరు, బాధ్యతల గురించి వివరంగా తెలుసుకున్నారు. వారు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై వేగంగా స్పందించి, సంబంధిత అధికారులకు సమాచారం అందజేసి, చట్టపరంగా సమస్యను పరిష్కరించే బాధ్యత మహిళా హెల్ప్ డెస్క్‌లో విధులు నిర్వహించే అధికారికి ఉందని ఆయన తెలిపారు.

నేరాలను అరికట్టడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకమని, ప్రతి ఒక్కరు దీనిని అందిపుచ్చుకోవాలని సూచించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, చెడు నడత కలిగిన వారి కదలికలపై నిఘా పెంచాలని ఆదేశించారు. యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా చేసి వారి భవిష్యత్తును అంధకారంగా మార్చే గంజాయి వంటి పదార్థాల విక్రయాలను కట్టడి చేసి యువతలో చైతన్యం తీసుకురావాలని సూచించారు. అనంతరం పోలీస్ డాగ్ స్క్వాడ్ భవనంలోని డాగ్ కెన్నెల్స్‌ను, జాగిలాలకు ఇచ్చే ఆహారాన్ని, వాటి శిక్షణ తదితర అంశాలను పరిశీలించారు. వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ప్రక్కనే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఇండియన్ పెట్రోల్ బంక్‌ను తనిఖీ చేశారు. అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, ప్రతి ఒక్కరు ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్‌పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి. రామాంజనేయులు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ జి.నారాయణ, బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ బి.హరికష్ణ, వెదుళ్లపల్లి ఎస్సై పి.భాగ్యరాజ్, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రత్యేక పిజిఆర్ఎస్

కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు, గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక శుక్రవారం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా లోని విభిన్న ప్రతిభావంతులు, గిరిజనుల సమస్యలను పరిష్కరించుటకు ప్రతినెలా నాలుగో శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక పి జి ఆర్ ఎస్ లో విభిన్న ప్రతిభావంతులు గిరిజనులు తమ సమస్యల అర్జీలను జిల్లా కలెక్టర్ కు అందజేసి సమస్య లు పరిష్కరించుకోవచ్చునని, ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

జల వనరులను సంరక్షించుకోవాలి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జల వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. ఉపాధి హామీ పథకం అమలుపై కేంద్ర మంత్రి ఢిల్లీ నుంచి అన్ని రాష్ట్రాల కలెక్టర్లతో గురువారం వీక్షణ సమావేశం నిర్వహించారు. వీక్షణ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ హాజరయ్యారు. జల వనరులను అన్ని ప్రాంతాలలో పరిరక్షించుకోవడానికి జల సంచి జాన్ భాగే దారి కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం చేపడుతుందని మంత్రి అన్నారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంగా జల శక్తి అభియాన్ అమలు జరుగుతోందన్నారు. అమత్ సరోవర్ లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. జల సురక్ష, జల శక్తి మంత్రాలయ పేరుతో చేపడుతున్న కార్యక్రమాలన్ని ప్రజా ప్రయోజనం కొరకేనన్నారు. ప్రజల కొరకు కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామీణ ప్రాంతాల్లో అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

రావి చెట్టును పరిశీలిస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

జీవం పోసుకున్న రావి చెట్టు

ఇంజనీరింగ్ అధికారులని అభినందించిన కమిషనర్

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలోని ముంగమూరు రోడ్డు మధ్యలోని రావిచెట్టుని ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రజల సౌకర్యార్థం అధికారులు ఆగష్టు 30న తొలగించి.. పక్కన గల గాంధీపార్కులో నాటారు. ఆ చెట్టు ఇప్పుడు జీవం పోసుకుని పార్క్ సందర్శనకు వచ్చిన చూపరులను ఆకర్షిస్తోంది. ఈ సందర్భంగా రావి చెట్టు జీవం పోసుకోవటానికి కృషి చేసిన నగర పాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులని నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అభినందించారు.